http://www.agnidharanews.com
# అగ్నిధార
నిజాల నిప్పు కణిక
గురువారం 23 జనవరి 2025
ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్
పేజీలు : 5 వెల : 5/-
Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.
ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు
సెల్ : 80088 17828



## మహారాష్ట్రలో ఘోర రైలు ప్రమాదం

- ప్రయాణికుల మీదకు దూసుకెళ్లిన రైలు...
- 8 మంది దుర్మరణం!
- పుష్పక్ ఎక్స్ ప్రెస్ ట్రైన్‌లో మంటలు చెలరేగాయన్న వదంతులతో భయాందోళనలకు గురై చైన్ లాగి కిందికి దిగిన ప్రయాణికులు
- పట్టాలు దాటుతున్న ఆ ప్రయాణికులను మరో ట్రాక్ వేగంగా దూసుకొచ్చిన కర్ణాటక ఎక్స్ ప్రెస్

## హైదరాబాద్‌లో హెచ్‌సీఎల్
# కొత్త టెక్ సెంటర్

- హైటెక్ సిటీలోని కొత్త క్యాంపస్‌ను ప్రారంభించాలని రేవంత్ రెడ్డిని కోరిన హెచ్‌సీఎల్ టెక్ సీఈవో
- దావోస్‌లో రేవంత్ రెడ్డితో హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో భేటీ
- హైటెక్ సిటీలో కొత్త క్యాంపస్‌ను నిర్మిస్తోన్న హెచ్‌సీఎల్ టెక్
- ఫిబ్రవరిలో దీనిని ప్రారంభించాలని సీఎంను కోరిన గ్లోబల్ సీఈవో
- తెలంగాణలో 'కంట్రోల్ ఎస్' భారీ పెట్టుబడి



సింగపూర్

దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో, ఎండీ సి.విజయకుమార్ చర్చలు జరిపారు. ఈ క్రమంలో వారి మధ్య ఎంవోయూ కుదిరింది. దీంతో వచ్చే నెలలో హెచ్‌సీఎల్ హైదరాబాద్‌లో కొత్త టెక్ సెంటర్ ఏర్పాటు చేయనుంది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ఒప్పందం చేసుకుంది. ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ హెచ్‌సీఎల్ హైదరాబాద్‌లో టెక్ సెంటర్ ఏర్పాటు చేయనుంది. తెలంగాణ పెవిలియన్‌లో సీఎం రేవంత్ రెడ్డితో హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో చర్చలు జరిపారు. హెచ్‌సీఎల్ కొత్త సెంటర్‌లో లైఫ్ సైన్సెస్, ఫైనాన్స్ సర్వీసెస్ సేవలకు ప్రాధాన్యమిస్తుంది. అత్యాధునిక క్లౌడ్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సొల్యూషన్‌లను అందిస్తుంది. హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణయంలో హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్ ఏర్పాటవుతుంది. ఇక తెలంగాణలో హెచ్‌సీఎల్ సేవల విస్తరణను సీఎం రేవంత్ రెడ్డి స్వాగతించారు. ప్రపంచంలో ఐటీ హబ్‌గా హైదరాబాద్ తన స్థానాన్ని మరోసారి పదిలం చేసుకుందని అభిప్రాయపడ్డారు. వచ్చే నెలలో కొత్త సెంటర్‌ను ప్రారంభించాలని ఆహ్వానించారు. - మిగతా3లో



## గ్రామసభలను చూస్తే.. ప్రజా పాలన తీరు ఏమిటో తెలిసిపోతోంది

- ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామ సభల్లో ప్రభుత్వాన్ని గ్యారంటీలపై నిలదీస్తున్నారు
- గ్రామ సభలకు వేసిన టెంట్లను కూడా ప్రజలు కోపంతో పీకేస్తున్నారు.
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

గత సంవత్సర కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును దగ్గర నుంచి గమనిస్తున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. నిన్న, ఇవాల్టి గ్రామసభలను చూస్తే కాంగ్రెస్ ప్రజాపాలన తీరు ఏమిటో తెలిసిపోతోందని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో సత్తుపల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ నేతలతో కేటీఆర్ సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామ సభల్లో ప్రభుత్వాన్ని గ్యారంటీలపై నిలదీస్తున్నారని కేటీఆర్ తెలిపారు. గ్రామ సభలకు వేసిన టెంట్లను కూడా ప్రజలు కోపంతో - మిగతా3లో

## అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకూ
# ప్రభుత్వ పథకాలు

- రేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియ
- ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యం
- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు
- పంట వేసినా వేయకున్నా రైతు భరోసా..
- భూమిలేని కూలీకి 12,000
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



కరీంనగర్

అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ పథకాలు అందుతాయని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల్లో భాగంగా తిమ్మాపూర్ మండలం రేణికుంటలో బుధవారం గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అడుగు - మిగతా3లో




## నల్గొండ బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు
# హైకోర్టు అనుమతి

- ఈ నెల 28న నల్గొండ క్లాక్ టవర్ సెంటర్‌లో మహాధర్నా నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయం
- పోలీసులు అనుమతి నిరాకరించడంతో హైకోర్టుకు బీఆర్ఎస్
- ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ధర్నాకు అనుమతి

3

## రైతు బంధులో
# రాబందులు




హైదరాబాద్

రియల్ ఎస్టేట్ వెంచర్లు, కోళ్ల ఫారాలు, ఇటుక బట్టీలు, రాళ్ల గుట్టలు, మట్టిదిబ్బలు, మట్టి క్వారీలు, వడ్ల మిల్లులు, కోల్డ్ స్టోరేజీలు, బీడు భూములు.. కావేవి రైతుబంధుకు అనర్హం అని కొందరు ఘనాపాటీలు నిరూపించారు. చక్కగా ఏళ్లకు ఏళ్లు ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడి సాయం పొందారు. 'రైతులు పెట్టుబడి కోసం అప్పులు చేసి, వాటిని తీర్చలేక ఆగం కావొద్దు.. సాఫీగా సాగు చేసుకోవాలి..' అన్న సంకల్పంతో గత ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని అమలు చేసింది. తద్వారా రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేసింది. కానీ.. రాజకీయ నేతల 'అండ దండలు', అధికారుల 'సహాయ సహకారాల'తో కొందరు సాగులో లేని భూములకు పట్టాలు చేయించుకున్నారు. వారి ఖాతాల్లో సుమారు రూ.10 కోట్లకు పైగా జమ - మిగతా3లో



## ఆప్ మధ్యతరగతి
# మేనిఫెస్టో

- మధ్య తరగతి ప్రజల కోసం 'ఆప్' ఏడు సూత్రాల 'మేనిఫెస్టో'
- ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్
- 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లకు ఉచిత వైద్య చికిత్స
- ప్రస్తుతం ఉన్న పథకాలను విస్తృతపరచడంతో పాటు మధ్యతరగతి ప్రజానీకంపై మరింత దృష్టి పెడతామని హామీ
- గత 75 ఏళ్లలో ఒక పార్టీ తరువాత మరొకటి అధికారంలోకి వచ్చినప్పటికీ మధ్యతరగతి వారు అణిచివేతకు గురవుతున్నారు

## ఆ ఎమ్మెల్యేపై బహిష్కరణ వేటు వేసిన జేడీయూ!



- మణిపూర్‌లో కీలక పరిణామం...
- బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న నితీశ్ కుమార్ పార్టీ
- బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న జేడీయూ
- తమ ఏకైన ఎమ్మెల్యే ప్రతిపక్షంలో ఉంటాడన్న రాష్ట్ర జేడీయూ అధ్యక్షుడు
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిపై వేటు
- అలాంటిదేమీ లేదంటూ జేడీయూ అధినాయకత్వం వివరణ
- మరోసారి చర్చనీయాంశంగా మారిన నితీశ్ కుమార్ వైఖరి

అగ్నిధార
http://www.agnidharanews.com
నిజాల నిప్పు కణిక

# ఆప్ మధ్యతరగతి మేనిఫెస్టో

**న్యూఢిల్లీ :** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ దేశంలోని మధ్య తరగతి ప్రజల కోసం ఏడు సూత్రాల 'మేనిఫెస్టో'ను బుధవారం ప్రకటించారు. వారిని వరుస ప్రభుత్వాలు అలక్షం చేశాయని, వారు 'పన్ను ఉగ్రవాదం' బాధితులు అని ఆయన ఆరోపించారు. మధ్య తరగతి భారతీయ ఆర్థిక వ్యవస్థకు అసలైన 'సూపర్ పవర్' అని, కానీ వారు సుదీర్ఘ కాలంగా అలక్ష్యానికి గురయ్యారని, వారిని పన్ను వసూలు కోసం దోపిడి చేశారని కేజ్రీవాల్ ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు. మధ్య తరగతివారం ఆందోళనలను పరిహరించడం లక్షంగా ఏడు సూత్రాల ప్రణాళికను కేజ్రీవాల్ ప్రకటించారు. విద్యా బడ్జెట్‌ను ప్రస్తుత రెండు శాతం నుంచి పది శాతానికి పెంచడం, ప్రైవేట్ పాఠశాలల ఫీజులకు గరిష్ఠ పరిమితి విధించడం ఆ డిమాండ్లలో ఉన్నాయి. నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో ఉండేందుకు ఉన్నత విద్య కోసం సబ్సిడీలను, ఉపకార వేతనాలను కూడా ఆయన ప్రతిపాదించారు. ఆరోగ్య సేవల వ్యయం పెంచవలసిన అవసరం ఉందని ఆప్ చీఫ్ స్పష్టం చేస్తూ, ఆరోగ్య బీమా ప్రీమియంలపై పన్నులు తొలగించడంతో పాటు జిడిపిలో పది శాతం పెరుగుదలను సూచించారు. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ. 7 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచాలని కూడా కేజ్రీవాల్ పిలుపు ఇచ్చారు. అవి మధ్య తరగతిపై భారీగా



ఆర్థిక భారం మోపుతున్నాయని ఆయన తెలిపారు. నిత్యావసర వస్తువులపై జిఎస్‌టిని తొలగించాలన్నది ఆప్ మరొక డిమాండ్. ఆ జిఎస్‌టి మధ్య తరగతి కుటుంబాలకు నష్టం కలిగిస్తోందని ఆయన అన్నారు. ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వృద్ధులకు ఉచిత ఆరోగ్య సేవలు సహా పటిష్ఠమైన రిటైర్‌మెంట్ ప్లాన్లు మరిన్ని ఉండాలని కూడా ఆయన సూచించారు. ఇటీవలి సంవత్సరాల్లో నిలిపివేసిన వృద్ధులకు రైలు చార్జీల్లో 50 శాతం రాయితీని పునరుద్ధరించాలని కూడా కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వానికి విజ&జప్తి చేశారు. స్వాతంత్ర్యం నాటి నుంచి మధ్య తరగతిని 'బానిస మనస్తత్వం' స్థాయికి కుదించినందుకు రాజకీయ పార్టీలను ఆయన విమర్శించారు. ఆప్ ఎంపిలు రానున్న పార్లమెంట్ సమావేశాల్లో మధ్య తరగతి వారి వాణిని వినిపించగలరని కేజ్రీవాల్ తెలియజేశారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికలకు కొన్ని వారాల ముందు కేజ్రీవాల్ ఈ ప్రకటన చేశారు. ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనుండగా ఫలితాలు 8న వెలువడుతాయి. 2020లో 70 అసెంబ్లీ సీట్లకు 62 కైవసం చేసుకున్న ఆప్ వరుసగా మూడవ విడత అధికారాన్ని ఆశిస్తోంది.

### కేంద్రానికి ఏడు డిమాండ్లు

మీడియా సమావేశంలో ఏడు డిమాండ్లను కేంద్ర ముందు కేజ్రీవాల్ ఉంచారు. ఎడ్యుకేషన్ బడ్జెట్‌ను 2 శాతం నుంచి 10 శాతానికి పెంచాలని, పీవీటీ స్కూళ్లను కూడా ఇందులో చేర్చాలని అన్నారు. ఉన్నత విద్యకు కేంద్రం సబ్సిడీలు, స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలన్నారు. హెల్త్ బడ్జెట్ 10 శాతానికి తగ్గించాలని, ఆరోగ్య బీమా నుంచి పన్ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఆదాయం పన్ను మినహాయింపు పరిమితిని రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలన్నారు. నిత్యావసరాలపై జీఎస్‌టీ తొలగించాలి. సీనియర్ సిటిజన్లకు రోబస్ట్ రిటైర్‌మెంట్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, దేశవ్యాప్తంగా ఉచిత హెల్త్ కేర్ అమలు చేయాలని అన్నారు. రైల్వే ప్రయాణాల్లో సీనియర్ సిటిజన్లకు ఇచ్చే రాయితీలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

# ఆ ఎమ్మెల్యేపై బహిష్కరణ వేటు వేసిన జేడీయూ!

**పాట్నా/మణిపూర్ :** మణిపూర్ రాజకీయాల్లో బుధవారం కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. బీరేన్ సింగ్ నేతృత్వంలోని బీజేపీ సర్కారుకు మిత్రపక్షం జేడీయూ షాకిచ్చింది. జేడీయూకు చెందిన ఏకైక ఎమ్మెల్యే ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్నారు. మణిపూర్ అసెంబ్లీలో ఆయన ప్రతిపక్షం వైపు కూర్చున్నారు. ఈ పరిణామం మణిపూర్ రాజకీయాల్లో కలకలం రేపింది. కేంద్రంలోని బీజేపీ సర్కారుకు కీలక మిత్రుడిగా ఉన్న జేడీయూ మద్దతు ఉపసంహరించుకోనుందా అనే అనుమానాలు రేకెత్తాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో ఏకంగా 12 ఎంపీ సీట్లు సాధించి బీజేపీ ప్రభుత్వానికి జేడీయూ ప్రధాన మిత్రపక్షంగా మారింది. ఈ నేపథ్యంలో మణిపూర్ పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. కానీ జేడీయూ అధిష్ఠానం అనుమతి కూడా తీసుకోకుండా ఆ పార్టీ మణిపూర్ ఎమ్మెల్యే బీజేపీ సర్కారుకు మద్దతు ఉపసంహరించుకున్నట్లు తేలింది. దాంతో జేడీయూ హైకమాండ్ ఆ ఎమ్మెల్యేను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. కాగా 2022లో జరిగిన మణిపూర్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 60 స్థానాలకుగాను బీజేపీ 32 స్థానాల్లో, జేడీయూ 6 స్థానాల్లో, ఎన్‌పీపీ 5 స్థానాల్లో, ఇండిపెండెంట్‌లు 3 స్థానాల్లో విజయం సాధించాయి. ఆ తర్వాత జేడీయూకు చెందిన ఆరుగురిలో ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీ పంచన చేరారు.



దాంతో జేడీయూకు ఏకైక ఎమ్మెల్యే మిగిలాడు. బీజేపీ బలం 37కు పెరిగింది.

**మద్దతు ఉపసంహరణపై జేడీయూ యూటర్న్..**

ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌లో బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంటున్నట్టు నితీష్ కుమార్ సారథ్యంలోని జేడీయూ మణిపూర్ రాష్ట్ర విభాగం ప్రకటించడం సంచలనమైన నేపథ్యంలో ఆ పార్టీ అధినాయకత్వం స్పందించింది. ఆ వార్తల్లో ఎంతమాత్రం నిజం లేదని జేడీయూ జాతీయ ప్రతినిధి రాజీవ్ రంజన్ ప్రసాద్ వివరణ ఇచ్చారు. పార్టీ జాతీయ నాయకత్వాన్ని సంప్రదించకుండా మణిపూర్ జేడీయూ రాష్ట్ర విభాగం అధ్యక్షుడు క్షేత్రమయుం బీరేన్ సింగ్ సొంతంగా ప్రకటన చేసినట్టు చెప్పారు. బీరేన్‌సింగ్‌ను క్రమశిక్షణారాహిత్యం కింద పదవి నుంచి తొలగించినట్టు వెల్లడించారు. దీనికి కొద్ది నిమిషాలకు ముందే మణిపూర్‌లోని బీజేపీ ప్రభుత్వానికి జేడీయూ మద్దతు ఉపసహరిం చుకున్నట్టు క్షేత్రమయుం బీరేన్ సింగ్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. బీజేపీకి తమ మద్దతు ఉండదని, జేడీయూ ఏకైక ఎమ్మెల్యే అబ్దుల్ నాసిర్ ఇక నుంచి ప్రతిపక్షంలో కూర్చుంటారని తెలిపారు. మణిపూర్‌లో బీజేపీ సారథ్యంలోని కూటమిలో 2022 నుంచి జేడీయూ భాగస్వామిగా ఉంది. అప్పట్ని ఎన్నికల్లో జేడీయూ నుంచి ఆరుగురు ఎమ్మెల్యేలు గెలుపొందగా, ఆ తర్వాత ఐదుగురు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ సారథ్యంలోని బీజేపీలో చేరిపోయారు.

కాగా, ఇటు బీహార్‌లోనూ, అటు కేంద్రంలోని ఎన్డీయేలోనూ నితీష్ కుమార్ జేడీయూ భాగస్వామిగా ఉంది. దీనికితోడు బీహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు కూడా జరగాల్సి ఉన్నాయి. ఈ నేపథ్యంలో మణిపూర్‌లోని బీజేపీ సర్కార్‌కు జేడీయూ మద్దతు ఉపసంహరించుకందంటూ ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ప్రకటించడం సంచలనమైంది. దీంతో కొద్దిసేపటికే జేడీయూ అధినాయకత్వం అలాంటిదేమీ లేదంటూ వివరణ ఇచ్చుకుంది.

# మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన కర్ణాటక సీఎం



ఇవాళ (బుధవారం) ఉదయం కర్ణాటకలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందిన వారి కుటుంబాలకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల చొప్పున నష్టపరిహారం అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు. బుధవారం ఉదయాన్నే ఉత్తర కన్నడ, రాయ్‌చూర్ జిల్లాల్లో రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఉత్తర కన్నడ ప్రమాదంలో 11 మంది, రాయ్‌చూర్ ప్రమాదంలో నలుగురు మరణించారు. ఈ రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారికి సరైన వైద్య సదుపాయం అందేలా చూడాలని సీఎం సిద్ధరామయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా కర్ణాటకలో బుధవారం ఉదయం రెండు ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఉత్తర కన్నడ జిల్లాలోని యల్లాపుర సంతలో పండ్లు విక్రయించేందుకు కొంతమంది ట్రక్కులో వెళ్తుండగా ఆ ట్రక్కు అదుపుతప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో 11 మంది మరణించారు. మరో 15 మంది గాయపడ్డారు. సావనూర్ - హుబ్బళి రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. రాయ్‌చూర్ జిల్లాలోని సింధనూర్‌లో మరో రోడ్డు ప్రమాదం జరిగింది. వారు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి బోల్తాపడటంతో నలుగురు అక్కడికక్కడే మృతిచెందారు. మరో 10 మంది గాయపడ్డారు.

# పెద్ద నగరంగా మహాకుంభ్

**మహాకుంభమేళా ఎలా ఉందో చూడండి..**

మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతోన్న సంగతి తెలిసిందే. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో 45 రోజులపాటు సాగే ఈ మహాకుంభ మేళాలో దాదాపు 40 కోట్ల మంది ప్రజలు పాల్గొంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. త్రివేణీ సంగమంలో స్నానాలు చేసేందుకు భక్తులు ప్రపంచం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.




అంతరిక్షం నుంచి..

భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు యూపీ సర్కార్ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. భక్తుల కోసం ప్రత్యేక టెంట్లను ఏర్పాటు చేసింది. దీంతో మహాకుంభ్ ఓ పెద్ద నగరాన్ని తలపిస్తోంది. ఇందుకు సంబంధించి కొన్ని ఫొటోలను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ తాజాగా విడుదల చేసింది. స్పేస్ సెంటర్ నుంచి కుంభమేళా ఏరియాను ఉపగ్రహాలు తీసిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

పెద్ద నగరంగా మహాకుంభ్

మహాకుంభ మేళాకు సంబంధించిన ఏర్పాట్లు చేయకముందు, చేసిన తర్వాత తీసిన ఫొటోలను ఇస్రో షేర్ చేసింది. ఆ ఫొటోల్లో గతేడాది ఏప్రిల్‌లో మహాకుంభ్ ప్రాంతం మొత్తం నిర్మానుష్యంగా కనిపిస్తుంది. ఇక డిసెంబర్ 22 నాటికి పూర్తిగా నిర్మాణాలు వెలిశాయి. ఈ నెల 10న తీసిన ఫొటోల్లో ఓ పెద్ద నగరాన్ని తలపించేలా మహాకుంభ్ ప్రాంతం కనిపించింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి.

భక్తుల కోసం..

జనవరి 13న ప్రారంభమైన మహా కుంభమేళా ఫిబ్రవరి 26వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా ముగుస్తుంది. భక్తుల కోసం సుమారు లక్షా 60 వేల టెంట్లను, లక్షా 50 వేల టెయిలెట్లను నిర్మించారు. అంతేకాకుండా, వంద బెడ్లతో సెంట్రల్ ఆస్పత్రిని ఏర్పాటు చేశారు. అలాగే, 25 ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలను కూడా ఏర్పాటు చేశారు. ఇక కుంభమేళా ప్రాంతంలో దాదాపు 125 అంబులెన్సులు అందుబాటో ఉన్నాయి. రాయ్‌బరేలీలోని ఎయిమ్స్ వైద్యులు నిత్యం అక్కడ అందుబాటులో ఉంటారు.

## 58బేటీ బచావో బేటీ పఢావో' పథకం పది సంవత్సరాలు

**న్యూఢిల్లీ:** 'బేటీ బచావో బేటీ పఢావో' పథకం పది సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో లింగ వివక్షలను అధిగమించడంలో అది కీలకం అయిందని, అదే సమయంలో విద్య, తన కలల సాకారానికి అవకాశాల కల్పన బాలికకు అందుబాటులో వచ్చేలా సరైన వాతావరణాన్ని అది సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం వెల్లడించారు. బేటీ బచావో బేటీ పఢావో (బిబిబిపి) పథకాన్ని ప్రధాని 2015 జనవరి 22న హర్యానా పానిపట్‌లో ప్రారంభించారు. శిశు లింగ నిష్పత్తి (సిఎస్ఆర్) క్షీణతను అరికట్టడానికి, జీవన వలయంలో మహిళా సాధికారత సమస్యలు పరిష్కరించడానికి బిబిబిపి దోహదం చేస్తుంది. 'ఇప్పుడు మనం బేటీ బచావో బేటీ పఢావో ఉద్యమానికి పది సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నాం. గడచిన దశాబ్దంలో అది పరివర్తనాత్మక, ప్రజల సాధికార పథకంగ మారింది. అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేసింది' అని మోడీ తెలిపారు. 'బేటీ బచావో బేటీ పఢావో' పథకం లింగ వివక్షలను అధిగమించడంలో కీలకం అయిందని, అదే సమయంలో బాలిక విద్య సౌకర్యం, తన కలల సాకారానికి అవకాశాలు పొందేటా సరైన వాతావరణాన్ని సృష్టించిందని ప్రధాని పేర్కొన్నారు.'ప్రజలు. వివిధ వర్గాల సేవా సంస్థలు అంకితభావంతో చేసిన కృషి ఫలితంగా 'బేటీ బచావో బేటీ పఢావో' గణనీయమైన మైలురాళ్లు సాధించింది' అని ప్రధాని మోడీ 'ఎక్స్'లో తన పోస్ట్‌లో తెలియజేశారు. 'చారిత్రకంగా స్వల్ప శిశు లింగ నిష్పత్తులు ఉన్న జిల్లాలు గణనీయంగా మెరుగుదలలను నమోదు చేశాయని, అవగాహన ప్రచారోద్యమాలు లింగ సమానత్వం ప్రాముఖ్యం భావనను పాదుకొల్పాయి' అని మోడీ తెలిపారు. 'అట్టడుగు స్థాయిలో ఈ ఉద్యమాన్ని చైతన్యభరితం చేసిన సంబంధిత వ్యక్తులు, సంస్థలను కొనియాడుతున్నాను. మన కుమార్తెల హక్కులను మనం ఇదే విధంగా కొనసాగిద్దాం

## మహారాష్ట్రలో ఘోర రైలు ప్రమాదం



మహారాష్ట్రలో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో 8 మంది ప్రయాణికులు దుర్మరణం పాలయ్యారు. పుష్పక్ రైల్లో మంటలు అంటుకోగానే ప్రయాణికులు చైన్ లాగారు. రైలు ఆగగానే ప్రాణ భయంతో ట్రాక్‌లపై పరుగులు తీశారు. అదే సమయంలో మరో ట్రాక్‌పై వచ్చిన బెంగళూరు ఎక్స్‌ప్రెస్ రైలు వారిని ఢీకొట్టింది. దాంతో ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే చనిపోయారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. పరిస్థితులను బట్టి చూస్తే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నది. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు.

## ఆప్ హెల్త్ స్కామ్, రూ.382 కోట్ల అవినీతి: కాంగ్రెస్




**న్యూఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంపై కాంగ్రెస్ సంచలన ఆరోపణలు చేసింది. ఆప్ ప్రభుత్వం ఆరోగ్య శాఖలో రూ.382 కోట్ల స్కామ్‌కు పాల్పడిందని కాంగ్రెస్ సీనియర్ నేత, ఏఐసీసీ కోశాధికారి అజయ్ మాకెన్ బుధవారంనాడు ఆరోపించారు. కాగ్ 14 నివేదికల్లో ఒక నివేదిక ఆరోగ్య శాఖలో స్కామ్‌కు సంబంధించినదని అన్నారు. "అవినీతిపై పోరాటం చేస్తామని అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ ఆ తర్వాత అవినీతిలో కూరుకుపోయారు. అప్పట్లో కాగ్ నివేదక ఆధారం చేసుకుని కాంగ్రెస్‌పై ఆవినీతి ఆరోపణలు చేశారు. ఈరోజు అరవింద్ కేజ్రీవాల్‌పై 14 కాగ్ నివేదికలు తీవ్ర ఆరోపణలు చేశాయి. ఇందులో రూ.382 కోట్ల హెల్త్ రిలేటెడ్ స్కామ్ జరిగినట్టు కాగ్ పేర్కొన్న నివేదక కూడా ఉంది" అని మాకెన్ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. మూడు ఆసుపత్రులకు టెంటర్‌కు మించి రూ.382.52 కోట్లు వెచ్చించినట్టు కాగ్ నివేదిక చెబుతోందని, తమ అక్రమాలు ఎక్కడ బయడతాయోననే కారణంతోనే ఆ నివేదికలను అసెంబ్లీలో ప్రవేశపెట్టుకుండా నిలిపివేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఢిల్లీలో ఆసుపత్రుల నిర్మాణంలో జరిగిన జాప్యంపై మాకెన్ మాట్లాడుతూ, పదేళ్లలో మూడు ఆసుపత్రులే సిద్ధం చేశారని, అవి కూడా కాంగ్రెస్ హయాంలో ప్రారంభించినవేనని అన్నారు. ఇందిరాగాంధీ ఆసుపత్రి ఏర్పాటులో ఐదేళ్లు, బురారి ఆసుపత్రిలో ఏర్పాటులో ఆరేళ్లు, మౌలానా ఆజాద్ డెంటల్ ఆసుపత్రి విషయంలో మూడేళ్లు జాప్యం జరిగిందన్నారు. దీంతో ఇందిరాగాంధీ ఆసుపత్రి అదనంగా రూ.314 కోట్లు, బురారి ఆసుపత్రికి అదనంగా రూ.41 కోట్లు, మౌలానా ఆజాద్ డెంటల్ కాలేజీకి రూ.26 కోట్లు అదనంగా ఖర్చు చేశారన్నారు. 2016-17 నుంచి 20-21-22 వరకూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బడ్జెట్ రూ.2,625 కోట్లు మంజూరైతే ఆ డబ్బు ఖర్చు చేయకపోవడం వల్ల నిధులు లాప్స్ అయ్యాయని, కోవిడ్ మహమ్మార సమయంలో కేంద్రం మంజూరుచేసిన నిధుల్లో 56 శాతం నిధులను ప్రజారోగ్యం, సంక్షేమానికి వినియోగించడంలో ఆప్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆసుపత్రుల్లో పడకలు, ఇతర సౌకర్యాలను కూడా కాగ్ తనిఖీ చేసిందని, సిబ్బంది కొరత ఉన్నట్టు గుర్తించిందని చెప్పారు. రాజీవ్ గాంధీ, జనక్‌పురి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో డాక్టర్ల కొరత 50 నుంచి 74 శాతం, నర్సుల కొరత 73 నుంచి 96 శాతం ఉందని అన్నారు. కాగా, 70 అసెంబ్లీ స్థానాలున్న ఢిల్లీకి ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనుంది. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు ఉంటుంది. 699 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు.

## భార్యతో సెల్ఫీ..మూల్యం చెల్లించుకున్న మావోయిస్ట్ అగ్రనేత చలపతి



**న్యూఢిల్లీ:** దశాబ్దాలుగా భద్రతా బలగాలకు చిక్కకుండా ముప్పతిప్పలు పెట్టిన మావోయిస్టు అగ్రనేత, సెంట్రల్ కమిటీలో కీలక సభ్యుడు చలపతి అలియాస్ జయరాం రెడ్డి ఎట్టకేలకు ఛత్తీస్‌గఢ్-ఒడిసా సరిహద్దులో గత వారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ఈ ఎన్‌కౌంటర్‌లో 20 మందికి పైగా మావోయిస్టులు హతం కావడం, ముఖ్యంగా రూ.కోటి రివార్డు ఉన్న అగ్రనేత చలపతి మరణించడంతో ఇది భద్రతా దళాల కీలక విజయమైంది. చలపతిని భద్రతా దళాలు ఎలా గుర్తించారు? అందుకు ఉపకరించిన కీలక ఆధారం ఏమిటి? చలపతి తన భార్య అరుణ అలియాస్ చైతన్య వెంకట్ రవితో సెల్ఫీ తీసుకోవడమే ఆయన కొంపముంచిందని, అందుకు మూల్యంగా ఆయన ప్రాణాలు కోల్పోయారని తెలిసింది. ఆంధ్ర ఒడిశా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ (ఓవోబీఎస్‌జడ్‌సీ) డిప్యూటీ కమాండర్‌గా అరుణ ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో 2016 మేలో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఆ ఎన్‌కౌంటర్ తర్వాత ఒక స్మార్ట్‌ఫోన్‌ను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అందులో చలపతి తన భార్య అరుణతో తీసుకున్న సెల్ఫీ కనబడింది. ఈ సెల్ఫీనే భద్రతా దళాలు చలపతిని గుర్తించడానికి సాయపడింది. చిత్తూరు జిల్లాకు చెందిన చలపతి ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో ప్రధానంగా తన కార్యకలాపాలు సాగుస్తూ వస్తున్నారు. అయితే బస్తర్‌లో ఇటీవల తరచు ఎన్‌కౌంటర్లు జరుగుతుండటంతో సేఫర్ ఆపరేషనల్ జోన్‌గా ఒడిశా సరహద్దు సమీపానికి ఆయన షిఫ్ట్ అయ్యారు. మిలటరీ తరహా వ్యూహాలు, గెరిల్లా యుద్ధతంత్రంలో చలపతి నేర్పరని అధికారులు తెలిపారు. ఒడిశాలోని నయాగఢ్ జిల్లాలో 2008 ఫిబ్రవరిలో జరిగిన కీలక దాడి వెనుక చలపతి ప్రధాన సూత్రధారిగా ఉన్నాడు. ఈ దాడి ఘటనలో 13 మంది భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన అనంతరమే చలపతిపై రూ.కోటి రివార్డును ప్రకటించారు

# రైతు బంధులో రాబందులు

-మొదటిపేజీ తరువాయి

అయింది. 'రైతుభరో సా' అమలు కోసం ఖమ్మం జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న సర్వేలో వెలుగులోకి వస్తున్న ఇలాంటి వాస్తవాలు ఎన్నో.. రాష్ట్రప్రభు త్వం ఈనెల 26 నుంచి 'రైతుభరోసా' అమలు చేయనున్న నేపథ్యంలో వ్యవసాయ, రెవెన్యూశాఖ అధికా రులు ఈ నెల16 నుంచి ఖమ్మం జిల్లావ్యాప్తంగా యోగ్యత ఉన్న భూముల గుర్తింపునకు సర్వే చేపడుతున్నారు. ఈ సర్వేలో రైతుబంధు అక్రమాలు కుప్ప లు తెప్పలుగా బయటపడుతున్నాయిఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా సాగుకు పనికి రాని సుమారు 15 వేల ఎకరాలకు పైగానే రైతుబంధు పథకం వర్తించినట్లు సర్వేలో తేలింది. జిల్లాకేంద్రం సమీపంలోని రఘునాథపాలెం, బల్లేపల్లి, వి.వెంకటాయపాలెం, ధంసలాపు రం, అల్లీపురం, కొదుమూరు, ప్రకాశ్‌నగర్, ఇల్లెందు రోడ్, శ్రీనివాసనగర్, ఖమ్మం రూరల్ ప్రాంతాల్లోనే సాగులో లేని 500 ఎకరాలకు పైగా ఈ పథకం వర్తించినట్లు సర్వేలో వెల్లడైంది.ఖమ్మం నగరానికి కూతవేటు దూరంలోని ధంసలాపురం ప్రాంతంలో సాగులో లేని సుమారు 250 ఎకరాలకు పథకం వర్తించినట్లు అధికా రులు సర్వేలో గుర్తించారు. ఖమ్మం నగరం రోజురోజుకూ తన పరిధులను విస్తరించుకుంటున్న క్రమంలో శివా రు గ్రామాల్లోని భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. దీంతో కొందరు వ్యవసాయ యోగ్యమైన వేలాది ఎకరాల భూములను కొందరు రియల్టర్ల కు విక్రయించారు. ఈ క్రమంలో ఆ భూములన్నీ సాగుకు పనికి రాని కన్వెర్టెడ్ భూములుగా మారాయి. ఆ వెంచర్లకు కూడా రైతుబంధు




పథకం వర్తించడాన్ని తాజాగా అధికారులు గుర్తించారు. ఖమ్మం రెవెన్యూ డివిజన్‌లోనే ఎక్కువగా రైతుబంధు పథకం దుర్వినియోగం అయిందని అధికారులు సర్వేలు గుర్తించారు. ఖమ్మం నగర శివారులోని 20 ఎకరాల వెంచర్, ఇటుక బట్టీలు, మట్టిదిబ్బలు, క్వారీలకు పథకం వర్తించింది. ఈ లిస్ట్‌లో కల్యాణ మండపాలు, కోల్డ్ స్టోరేజీలు, వడ్ల మిల్లులు కూడా ఉండడంతో సర్వే అధికారులు ముక్కున వేలేసుకుంటున్నారు.ఇలా ఖమ్మం చుట్టుప క్కల ప్రాంతాల్లోనే సాగులో లేని సుమారు 500 ఎకరాల భూములకు పథకం వర్తించిందంటే.. ఇక జిల్లావ్యాప్తంగా ఎంత ప్రజాధనం అనర్హుల ఖాతాల్లో జమ అయిందో ఇట్టే అంచ నా వేయొచ్చు. ఈ నేపథ్యంలో ప్రభు త్వం పక్కాగా సర్వే చేపట్టి, సాగులో ఉన్న భూమలకే రైతుభరోసా వర్తింపజేయాలనే డిమాండ్ సర్వత్రా వ్యక్తమవుతున్నది

# గ్రామసభలను చూస్తే.. ప్రజా పాలన తీరు ఏమిటో తెలిసిపోతోంది

-మొదటిపేజీ తరువాయి

పీకేస్తున్నారు. సత్తుపల్లిలో సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మంలో పువ్వాడ అజయ్ ఓడిపోవడంతో ఆ నియోజకవర్గ ప్రజలు ప్రజలు ఎంతో కోల్పోయారు. గ్రామాలు, పట్టణాల్లో కేసీఆర్ హాయంలో జరిగినన్నీ పనులు గతంలో ఎప్పుడూ జరగలేదు. మున్సిపాలిటీకి రూ. 50 లక్షలు కేటాయిస్తే గొప్ప అనుకునే పరిస్థితి ఉండేది.. కేసీఆర్ హయంలో ఆ పరిస్థితి మారి పల్లెలు, పట్టణాల్లో అభివృద్ధి జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు.

భవిష్యత్ మనదే. అన్ని వర్గాలలో ఈ ప్రభుత్వంపై అసంతృప్తి ఉంది. సత్తుపల్లిలో మళ్ళీ ఎగిరేది గులాబీ జెండానే. మళ్ళీ కేసీఆర్‌ను సీఎంను చేసుకునే దాకా విశ్రమించకుండా పోరాడుదాం. ఉమ్మడి ఖమ్మంలో మళ్ళీ బీఆర్ఎస్ విజయకేతనం ఎగురేస్తుంది. సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు 23 మంది బీఆర్ఎస్ నుంచి గెలిస్తే 17 మంది ఇంకా పార్టీలోనే కొనసాగుతుండటం పార్టీ పట్ల వారికున్న విధేయతకు నిదర్శనం. రైతుల సమస్యలపై అధ్యయన కమిటీ వేశాము. రానున్న రోజుల్లో ప్రజావ్యతిరేక ప్రభుత్వంపై మరింత గట్టిగా పోరాడుదాం. త్వరలోనే సత్తుపల్లి నేతలతో కేసీఆర్ సమావేశమవుతారని కేటీఆర్ తెలిపారు.

రేపు ఏదో దశలో ఈ ప్రభుత్వాన్ని తిరస్కరిస్తారు : కేటీఆర్

గ్రామసభల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఇవాళ ఆగ్రహంతో టెంట్లను కూలగొట్టినట్టే.. రేపు ఏదో దశలో ఈ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరిస్తారని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అధ్యయన కమిటీ చైర్మన్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అధ్యక్షతన మంచిరేవులలోని ఆయన నివాసంలో ఈ సమావేశం జరగ్గా.. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. సమావేశం ముగిసిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

నల్లగొండలో బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు ఈ నెల 28న అనుమతి ఇచ్చింది. అయితే ఈ రాష్ట్రంలో ప్రజాపాలన



నడుస్తున్నది.. నిరసన చెప్పొచ్చు అని సీఎం రేవంత్ రెడ్డి చాలా సార్లు చెప్పారు. మా చిన్న ధర్నాకే ఆగమాగం అయిపోయి.. చివరికి అనుమతి నిరాకరించారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా రాజ్‌భవన్ ముందు ధర్నా చేయొచ్చట. వందలాది వాహనాలు తిరిగే బిజీ రోడ్డు రాజ్‌భవన్ రోడ్డు.. అక్కడ సీఎం, మంత్రులు ధర్నా చేస్తే ట్రాఫిక్‌కు ఇబ్బంది కాదంట. కానీ మేం నల్లగొండ క్లాక్ టవర్ వద్ద ధర్నా చేస్తే.. ట్రాఫిక్ స్తంభించిపోతుందట. అది అంతర్జాతీయ రహదారి అయినట్టు రాష్ట్రాల మధ్య రాకపోకలు దెబ్బతినే విధంగా ఉందని రిపోర్టు ఇచ్చి నిరాకరించారు. చివరకు హైకోర్టు న్యాయం చేసింది. రైతు మహాధర్నాకు అనుమతి ఇచ్చినందుకు హైకోర్టుకు ధన్యవాదాలు. కోర్టు ఆదేశాల మేరకు నడుచుకుని రైతుల ఆవేదన, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కేటీఆర్ తెలిపారు.

**6 లక్షల 47 వేల పైచిలుకు రేషన్ కార్డులు ఇచ్చాం..**

ఒక అబద్దాన్ని నిజం చేయడానికి వందసార్లు చెప్తే నిజం అవుతుందనే అపోహలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. మేం మీలాగా రేషన్ కార్డు ఇచ్చేందుకు హడావుడి చేయలేదు. పబ్లిషిటి చేయాలనే పిచ్చి కాంగ్రెసోళ్లకు ఉంది. మా ప్రభుత్వ హయాంలో 6 లక్షల 47 వేల పైచిలుకు రేషన్ కార్డులు ఇచ్చాం. ఏనాడూ కూడా పబ్లిషిటి చేయలేదు. మీ సేవ ద్వారా లబ్దిదారులు దరఖాస్తు చేసుకుంటే ఇచ్చాం. కానీ మేం అసలు రేషన్ కార్డులు ఇవ్వనట్టు కాంగ్రెస్ నేతలు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

**గ్రామసభల్లో ప్రజలు మర్లబడుతున్నారు..**

గ్రామసభల్లో ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద సమాధానాలు ఉన్నాయా? ఆరు గ్యారెంటీలు, రుణమాఫీ, రైతుబంధు గురించి ప్రజలు అడుగుతున్నారు. వీటికి సమాధానం చెప్పేందుకు ప్రభుత్వం వద్ద సత్తా లేదు. అధికారంలోకి రాగానే ప్రజా పాలన పేరిట కోటి 6 లక్షల దరఖాస్తులు తీసుకున్నారు. రేషన్ కార్డు, రైత భరోసా కోసం దరఖాస్తులు తీసుకున్నారు. మళ్లీ ఇప్పుడు ఎందుకు తీసుకుంటున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎవరి తప్పు ఇది.. ఆ దరఖాస్తులు ఎక్కడ..? ప్రభుత్వం వద్ద సమాచారం లేదు. ప్రభుత్వం పరిపాలనలో నిమగ్నం కావాలి.. ఇతర కార్యక్రమాలు బంద్ చేయాలి. ప్రజలకు మేలు చేసే విధంగా పని చేస్తే నిరసనలు తప్పుతాయి. లేదంటే నిరసనలు తప్పవు. ఇవాళ గ్రామసభల్లో ప్రజలు మర్లబడుతున్నారు.. టెంట్లు కూలగొడుతున్నారు. రేపు ఇదే తీరుగా కొనసాగితే ఏదో దశలో ప్రజలు తిరస్కరిస్తారు అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

**వాళ్ల ప్రయారిటీ ఫార్ములా కేసు.. మా ప్రయారిటీ ఫార్మర్..**

ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలు పడకేశాయని దేశమంతా అంటోంది. క్రైమ్ రేట్ పెరిగింది. హోం మంత్రి లేరు. సీఎం కేవలం ప్రతిపక్షాల మీద కేసులు పెడుతున్నారు. వాళ్ల ప్రయారిటీ ఫార్ములా కేసు.. మా ప్రయారిటీ ఫార్మర్. ఎవరేం అనుకున్నా.. మేం రైతుల పక్షాన పోరాటం చేస్తాం. రైతుల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు ప్రయత్నిస్తున్నాం అని కేటీఆర్ తెలిపారు.

## అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకూ ప్రభుత్వ పథకాలు

-మొదటిపేజీ తరువాయి

ముందుకు వేసిందని అన్నారు. ఎంతమందికి అర్హత ఉంటే అంతమందికీ రేషన్ కార్డులు అందిస్తామని తెలిపారు. పెళ్లయిన వారికి విడిగా కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల మార్పు చేర్పులు అన్ని పూర్తి చేస్తామని అన్నారు. గతంలో మీసేవ, ప్రజావాణి, సర్వేలలో సమర్పించిన దరఖాస్తులన్నీ పరిశీలిస్తామని, అర్హత ఉన్న వారందరికీ కార్డు ఇస్తామని అన్నారు. గ్రామ సభల్లో ప్రకటించిన జాబితాలో పేర్లు లేకున్నా అదే సభలో దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. 2014లో 90 లక్షల రేషన్ కార్డులు ఉంటే గత పది సంవత్సరాలలో కేవలం 40,000 మందికి మాత్రమే రేషన్ కార్డు ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రభుత్వం 40 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇస్తుందని అన్నారు. అందరికీ రేషన్ కార్డు అందిన తర్వాత ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు. అర్హత ఉన్న వాళ్లందరికీ ఇల్లు కట్టించే ప్రక్రియ చేపట్టామని, ఇండ్ల మంజూరు జాబితాలో పేరు లేకుంటే దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. స్వంతస్థలం ఉన్నవారు ఇల్లు కట్టు కునేందుకు ఐదు లక్షల రూపాయలు ఇస్తున్నామని, ఎస్సీ ఎస్టీలకు మరో లక్ష ఆదనంగా ఇస్తామని తెలిపారు. సాగు చేసేందుకు యోగ్యంగా ఉన్న ప్రతి ఎకరానికి సంవత్సరానికి 12000 రైతు భరోసా ఇవ్వబోతున్నామని తెలిపారు. పంట వేసినా వేయకున్నా వ్యవసాయానికి ముఖ్యంగా ఉంటే రైతు భరోసా అందుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఏడాదికి 12,000 అందజేస్తున్నామని అన్నారు. ఈ స్థాయిలో ఇన్ని ప్రభుత్వ పథకాలు ఒకేసారి అమలు చేయడం చరిత్రలో ఎక్కడా లేదని తెలిపారు. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని అన్నారు. గతంలో ప్రజా పాలన సమయంలో దరఖాస్తు ఫారం సరిగ్గా నింపకపోవడం వల్ల ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేరు లేనివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రామసభ పూర్తయిన తర్వాత కూడా ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వవచ్చని అన్నారు. అన్ని దరఖాస్తులు పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్ పాల్గొన్నారు.

## నల్గొండ బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు హైకోర్టు అనుమతి

నల్గొండ బీఆర్ఎస్ రైతు మహా ధర్నాకు తెలంగాణ హైకోర్టు అనుమతి ఇచ్చింది. తమ మహా ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. ఈ నెల 28న నల్గొండ క్లాక్ టవర్ సెంటర్‌లో రైతు మహాధర్నా నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. అయితే పోలీసులు అనుమతులు ఇవ్వలేదు. దీంతో బీఆర్ఎస్ నేతలు మహాధర్నాకు అనుమతులు ఇచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం జనవరి 28న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మహాధర్నా కార్యక్రమానికి అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## కిడ్నీ దందా నడుపుతున్న ఆస్పత్రి సీజ్.. యజమాని అరెస్ట్

**హైదరాబాద్ :** నగరంలో కిడ్నీ రాకెట్‌ను నడుపుతున్న అలకనంద ఆస్పత్రిని అధికారులు సీజ్ చేశారు. ఆరు నెలల నుంచి కిడ్నీల దందా జరుగుతున్నట్లు అధికారులు తేల్చారు. ఇప్పటికే కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ జరుగుతున్న సమయంలో ఒక మహిళ మృతి చెందింది. అయితే ఈ విషయం బయటకు రాకుండా హాస్పిటల్ యాజమాన్యం నొక్కి పెట్టింది. ఎటువంటి అనుమతులు లేకుండానే హాస్పిటల్ యజమాని సుమంత్ ఆరు నెలల నుంచి ఈ కిడ్నీ దందాను నడుపుతున్నట్లు గుర్తించారు. దీంతో సుమంత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సుమంత్‌కు సహకరించిన హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు యూరాలజిస్టులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. హాస్పిటల్ పెట్టినప్పటి నుంచి ఎన్ని కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ జరిగాయి అనేదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మరోవైపు అలకనంద హాస్పిటల్‌లో కిడ్నీ రాకెట్ వ్యవహారాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. నిజా నిజాలు తెలుసుకునేందుకు కమిటీని నియమించింది ప్రభుత్వం. నెఫ్రాలజిస్ట్, న్యూరాలజిస్ట్‌లతో కలిపి ఉస్మానియా మాజీ సూపరింటెండెంట్ నాగేందర్ నేతృత్వంలో కమిటీని హెల్త్ మినిస్టర్ దామోదర్ రాజనర్సింహ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో కమిటీ సభ్యులు.. అలకనంద హాస్పటల్‌ను పరిశీలించారు. కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. అయితే హాస్పిటల్ సీజ్‌లో ఉండటంతో గాంధీ ఆస్పత్రికి కమిటీ సభ్యులు బయలుదేరి వెళ్లారు. ఆస్పత్రిలో జనరల్ ఫిజీషియన్, సాధారణ శస్త్ర చికిత్సల నిర్వహణకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ కిడ్నీ మార్పిడి దందాను మొదలుపెట్టారు. ఆస్పత్రి నిర్వాహకుడు సుమంత్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కిడ్నీ మార్పిడి చేసి పరారైన వైద్యుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

**గుట్టు చప్పుడు కాకుండా కిడ్నీ మార్పిడి...**

కాగా.. సరూర్‌నగర్‌లోని అలకనంద ఆస్పత్రిలో గత కొంత కాలంగా గుట్టుచప్పుడు కాకుండా కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు జరుగుతున్నట్లుగా ఇప్పటికే నిర్ధారణ అయ్యింది. నిన్న ఒక అపరిచిత వ్యక్తి నుంచి వైద్యశాఖ అధికారులకు ఫోన్ కాల్ వెళ్లింది. ఇందులో భాగంగా అలకనంద ఆస్పత్రిలో రహస్యంగా కిడ్నీ మార్పిడి ఆపరేషన్ జరుగుతోందని వైద్యశాఖ అధికారులకు సమాచారం అందింది. వెంటనే డీఎన్‌హెచ్‌వోతో పాటు పోలీసులు ఆస్పత్రికి చేరుకున్నారు. అదే సమయం కిడ్నీ మార్పిడి ఆపరేషన్ జరిగిన తర్వాత ఇద్దరు పేషంట్లు, వారితో వచ్చిన వారు అక్కడే ఉండటంతో వెంటనే వారిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఇద్దరికి సంబంధించి కిడ్నీలను వేరే వ్యక్తులకు అమర్చినట్లు గుర్తించిన పోలీసులు వెంటనే ఆస్పత్రిని సీజ్ చేశారు.

# హైదరాబాద్‌లో హెచ్‌సీఎల్ కొత్త టెక్ సెంటర్

-మొదటిపేజీ తరువాయి

కాగా దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో, ఎండీ సి.విజయకుమార్ చర్చలు జరిపారు. వచ్చే నెలలో హైదరాబాద్ హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్ ఏర్పాటు కానుంది. ఈ మేరకు ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుండి హెచ్‌సీఎల్ గోల్డ్ సర్టిఫికేషన్ అందుకుంది.ఈ హెచ్‌సీఎల్ కొత్త సెంటర్ ఏర్పాటుతో దాదాపు 5 వేల మంది ఐటీ నిపుణులకు ఉద్యోగాలు రానున్నాయి.

**తెలంగాణలో 'కంట్రోల్ ఎస్' భారీ పెట్టుబడి**

హైదరాబాద్‌లో రూ.10 వేల కోట్ల భారీ పెట్టుబడికి 'కంట్రోల్ ఎస్' ముందుకు వచ్చింది. 400 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూ కుదిరింది. దీంతో తెలంగాణలో 3,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశముంది. మంత్రి శ్రీధర్ బాబు, 'కంట్రోల్ ఎస్' సీఈవో శ్రీధర్ సమక్షంలో ఈ ఒప్పందాలు జరిగాయి. ఈ డేటా సెంటర్ రాష్ట్రంలో మరో మైలురాయి కానుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

**యూనీలీవర్‌తో బోణీ**

కాగా దావోస్‌లో పెట్టుబడుల సాధనలో తెలంగాణ ప్రభుత్వం బోణీ కొట్టింది. విస్తరణ ప్రణాళికలో భాగంగా తెలంగాణలో రెండు తయారీ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని యూనీ లీవర్ కంపెనీ తెలిపింది. తెలంగాణలో పామాయిల్ ఫ్యాక్టరీ, రిఫైనింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామనిబీ సీసా మూతలు ఉత్పత్తి చేయడానికి కొత్త తయారీ యూనిట్ పెడతామని ప్రకటించింది. యూనీ లీవర్ ఉత్పత్తులు ఎక్కువగా ద్రవ రూపంలో సీసాల్లో అమ్ముడవుతున్నాయి. ప్రస్తుతం బాటిల్ క్యాప్‌లను ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. రాష్ట్రంలోనే సీసా మూతలను ఉత్పత్తి చేస్తే దిగుమతి అవసరం ఉండదని కంపెనీ తెలిపింది. పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చిన యూనీ లీవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని, కామారెడ్డి జిల్లాలో తగిన స్థలాన్ని కేటాయిస్తామని స్పష్టం చేశారు. దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందం మంగళవారం పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశమైంది. పెట్టుబడుల ఆకర్షణకు ఏర్పాటు చేసిన తెలంగాణ పెవిలియన్లో యూనీ లీవర్ సీఈవో హీన్ షూ మేకర్, చీఫ్ సప్లయ్ చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు చర్చలు జరిపారు. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచ దిగ్గజ కంపెనీగా యూనీలీవర్‌కు పేరుంది. మన దేశంలో హిందుస్థాన్ లీవర్ పేరిట వ్యాపారాలు నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో ఉన్న వ్యాపార అవకాశాలను సీఎం రేవంత్ వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలు, నైపుణ్యమున్న మానవ వనరులు, ప్రభుత్వ ప్రోత్సాహాలను తెలిపారు. దక్షిణ భారత దేశంలోని అన్ని రాష్ట్రాలకూ తెలంగాణ వారధిగా ఉంటుందని, అనుకూల వాతావరణంతోపాటు తూర్పు, పడమరన ఉన్న మిగతా రాష్ట్రాలకు ముఖ ద్వారంగా ఉంటుందని అన్నారు. తెలంగాణలో వినియోగ వస్తువులకు భారీ మార్కెట్ ఉందని, సులభతర వ్యాపార విధానాలు అదనపు బలమని చెప్పారు. తెలంగాణ రైజింగ్ 2050 విజన్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న భవిష్యత్తు ప్రణాళిక ప్రపంచంలో అత్యుత్తమంగా అందరినీ ఆకర్షిస్తోందన్నారు. దాంతో, తెలంగాణలో వ్యాపారాల విస్తరణకు, కొత్త యూనిట్ ఏర్పాటుకు యూనీ లీవర్ ముందుకొచ్చింది. ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎంవో ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పెట్టుబడుల ప్రోత్సాహ విభాగం ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**స్కైరూట్ రూ.500 కోట్ల పెట్టుబడులు**

తెలంగాణలో ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ అండ్ టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని ప్రైవేటు రంగంలో తొలి అంతరిక్ష ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించిన స్కైరూట్ కంపెనీ ప్రకటించింది. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఈ కంపెనీ వ్యవస్థాపకుడు పవన్ కుమార్ చందన దావోసలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకున్నారు. ఒప్పందం ప్రకారం.. తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ మరియు టెస్టింగ్ యూనిట్‌ను స్కైరూట్ ఏర్పాటు చేస్తుంది. ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు రూ.500 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ఒప్పందంపై సీఎం రేవంత్ ఆనందం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌కు చెందిన సంస్థ అత్యాధునిక సాంకేతిక రంగంలో విజయం సాధించటం గర్వంగా ఉందన్నారు. స్కైరూట్‌తో ప్రభుత్వ భాగస్వామ్యం అంతరిక్ష రంగంపై తమ వ్యూహాత్మక దృష్టిని చాటిచెబుతుందన్నారు. త్వరలోనే హైదరాబాద్‌ను ప్రైవేట్ రంగ అంతరిక్ష కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా అభివృద్ధి చేస్తామన్నారు. తె లంగాణలో పెట్టుబడులు పెట్టడం తమకు సంతోషంగా ఉందని స్కైరూట్ సహ వ్యవస్థాపకుడు పవన్ కుమార్ చందన అన్నారు. తెలంగాణ రైజింగ్, హైదరాబాద్ రైజింగ్ లక్ష్య సాధనలో భాగం పంచుకుంటామన్నారు.

**పారిశ్రామికవేత్తలతో చర్చలు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సదస్సులో వివిధ కంపెనీల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సమావేశమైంది. కృత్రిమ మేధ (ఏఐ)తో కూడిన ఉత్పత్తుల్లో ప్రపంచ ఖ్యాతిగాంచిన కాలిఫోర్నియా కేంద్రంగా ఉన్న సాంబానోవా కంపెనీ చీఫ్ గ్రోత్ ఆఫీసర్ సూలేతో చర్చలు జరిపారు. ప్రధానంగా తెలంగాణలో సెమీ కండక్టర్ పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడుల అవకాశాలపై చర్చించారు. కంపెనీతో చర్చలు సానుకూలంగా ముగిశాయని, త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయని అధికారవర్గాలు తెలిపాయి.

**మెఘా రూ.15 వేల కోట్ల పెట్టుబడులు**


తెలంగాణ ప్రభుత్వంతో మెఘా ఇంజనీరింగ్ కంపెనీ 3 కీలక ఒప్పందాలు చేసుకుంది. రాష్ట్రంలో 2,160 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్ట్ ఏర్పాటుకు పరస్పర అవగాహన ఒప్పందం (ఎంవోయూ)పై సంతకాలు చేసింది. దావోస్ సదస్సులో మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో మెఘా కంపెనీ ఎండీ పీవీ కృష్ణారెడ్డి ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ప్రాజెక్టుపై దాదాపు రూ.11 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. నిర్మాణ దశలో దాదాపు వెయ్యి మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. కార్యకలాపాలు ప్రారంభించిన తర్వాత మరో 250 మందికి అదనంగా ఉద్యోగాలు లభిస్తాయి. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 లక్ష్య సాధనలో పాలుపంచుకునేందుకు ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు మెఘా కంపెనీ అధినేత ప్రకటించారు.

## సంపాదకీయం

# కాల్పుల విమరణ ఇజ్రాయెల్ జిమ్మిక్కు!

గాజాపై ఇజ్రాయిల్ జరిపిన పదిహేను నెలల మారణకాండ తర్వాత జరిగిన ఒప్పందంతో ప్రస్తుతానికి అది ఆగిపోయింది. దీంతో అటు పాలస్తీనియన్లు, ఇటు ఇజ్రాయిలీలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఉపశమనం ఎంతకాలం ఉంటుందో ఎవరూ చెప్పలేరు. కాపురం చేసే కళ కాళ్ల గోళ్ల దగ్గరే తెలుస్తుందంటారు.ఒప్పందం అమల్లోకి వచ్చిన తర్వాత గాజాలో రాఫా ప్రాంతంలో ఒక బాలుడితో సహా ముగ్గుర్ని ఇజ్రాయిలీ దళాలు కాల్చిచంపాయి. పాలస్తీనాలోని మరో ప్రాంతమైన పశ్చిమ గట్టు జెరూసలెం నగర పరిసరాల్లోని గ్రామాల్లో దురాక్రమణదారులుగా ఉన్న ఇజ్రాయిలీలు తమ మిలిటరీ కనుసన్నల్లో పాలస్తీనియన్ల మీద దాడులకు తెగబడ్డారు. మారణకాండతో పోలిస్తే చూసేవారికి ఇవి చిన్న ఉదంతాలుగానే కనిపించవచ్చు గానీ చిత్తశుద్ధి లేదనేందుకు నిదర్శనం. అందుకే కాల్పుల విరమణ ఒప్పందంతో ఎవరూ పండుగ చేసుకోవటం లేదు. పాలస్తీనియన్లకు రెండు అవకాశాలు మాత్రమే ఉన్నాయి. ఒకటి యూదు మూకల దాడుల్లో ప్రాణాలు అర్పించటం లేదా మాతృభూమి కోసం తెగబడి ప్రతిఘటించటం. ఏడు దశాబ్దాలుగా జరుగుతున్నదిదే. అదే ఇజ్రాయిలీలను చూస్తే వారికి ప్రాణభయం లేకున్నా, ఎటువైపు ఎవరు దాడి చేస్తారో అన్నభయంతో బతుకులీడుస్తున్నారు. సైరన్ల మోతలు వినిపిస్తే చాలు సొరంగాల్లోకి వెళ్లాల్సి వస్తోంది. గాజాలో 47వేల మందిని చంపివేశారు. వీరిలో 80శాతం మంది మహిళలు, పిల్లలే ఉన్నారు. ఒప్పందం మూడు దశల్లో అమలు జరుగుతుంది.హమాస్ వద్ద ఉన్న బందీలు, ఇజ్రాయిల్ వద్ద ఉన్న నిర్బంధితుల విడుదల తరువాత గాజా పరిస్థితి అజెండాలోకి రానుంది.రెండవ దశలో ఇజ్రాయిల్ సైన్యం పూర్తిగా గాజా నుంచి వైదొలగటం, నిరాశ్రయులైన వారిని స్వస్థలాలకు రప్పించటం, బందీలు–ఖైదీలను పూర్తిగా విడుదల చేయటం, మూడవ దశలో హమాస్ చేతుల్లో బందీలుగా ఉండి మరణించిన వారి మృతదేహాల అప్పగింత ఇతర అంశాలు ఉంటాయి. ఈ ఒప్పందం గురించి ఎవరికి ఉండే అనుమానాలు వారికి ఉన్నప్పటికీ అంగీకారం మేరకు ఆదివారం నుంచి అమలు ప్రారంభమైంది. నిర్ణీత గడువులోగా హమాస్ విడుదల చేసే ముగ్గురు బందీల పేర్లు చెప్పలేదంటూ కాల్పుల విరమణ ప్రారంభమైనప్పటికీ రెండు గంటల వ్యవధిలో ఇజ్రాయిల్ మిలిటరీ దాడులు జరిపి 19 మంది ప్రాణాలు తీసి 36 మందిని గాయపరిచిందంట్టే ఏ చిన్నసాకు దొరికినా మాట తప్పేందుకు పూనుకుంటుందన్న అనుమానం తలెత్తింది. ఆదివారం నాడు బందీలలోని ముగ్గురు మహిళలను హమాస్ రెడ్‌క్రాస్ ప్రతినిధులకు అప్పగించింది. దానికి ప్రతిగా ఇజ్రాయిల్ తొంభైమంది పాలస్తీనియన్లను వదలిపెట్టింది. తదుపరి 25వ తేదీ(శుక్రవారం నాడు) మరో నలుగురు మహిళలను అప్పగించనుంది. ఒక్కో బందీకి 30 లేదా 50 మంది పాలస్తీనియన్లను విడుదల చేయవచ్చని వార్తలు వచ్చాయి. మొత్తం 33 మంది బందీలు, వెయ్యికిపైగా నిర్బంధితుల విడుదల ఆరువారాల ప్రక్రియ సాఫీగా ముగిసిన తరువాత రెండవ దశ అమల్లోకి వస్తుంది. ఎవరెన్ని భాష్యాలు చెప్పినప్పటికీ కొన్ని వాస్తవాలను ఎవరూ మూసిపెట్టలేరు. ఇజ్రాయిల్ డేగకన్ను కప్పి హమాస్ సాయుధులు గాజా సరిహద్దులో ఉన్న ఇజ్రాయిల్ భూభాగంలో ప్రవేశించి 2023 అక్టోబరు ఏడు రాత్రి జరిపిన దాడుల్లో 1,139 మరణించారు, 200 మందిని బందీలుగా పట్టుకున్నారు. దానికి ప్రతీకారం పేరుతో ఇజ్రాయిల్ మిలిటరీ మరుక్షణం నుంచి 2025 జనవరి 19వ తేదీ వరకు మారణకాండ జరుపుతూనే ఉంది. హమాస్ దాడులను ఎవరూ సమర్ధించలేదు, కానీ ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని మానవహక్కులు, మానవత్వం గురించి నిత్యం పారాయణం చేసే పశ్చిమ దేశాలు నిస్సిగ్గుగా సమర్ధించాయి, అమెరికా అయితే గాజాను ధ్వంసం చేసేందుకు సామూహికంగా జనాన్ని చంపేందుకు రెండువేల పౌండ్ల బరువుండే భారీ బాంబులను కూడా సరఫరా చేస్తామని చెప్పింది. ప్రపంచంలో అత్యంత ఆధునిక నిఘా, ప్రత్యర్థులను మట్టుబెట్టే పరిజ్ఞానం ఇజ్రాయిల్ సొంతమని ఎంతోమంది చెబుతారు. అయితే గాజా, హమాస్ విషయంలో అది వాస్తవం కాదని పదిహేను నెలల పరిణామాలు రుజువు చేశాయి. హమాస్ వద్ద ఆధునిక ఆయుధాలు లేవన్నది బహిరంగ రహస్యం. వారికి ఉన్నది జనబలం, ఆదరణ మాత్రమే.ఎక్కడ ఉంటారో,ఎవరు సాయుధుడో, ఎవరు సాధారణ పౌరుడో గుర్తించలేనంతగా మమేకమయ్యారు. ప్రతి ఒక్కరూ పౌరుడే, అవసరమైపుడు సాయధుడే. వ్యూహం ఎప్పటికప్పుడు మార్చుకోగలిగిన నేర్పరితనాన్ని బతుకుపోరు నేర్పింది. అందుకే ఇజ్రాయిల్ మిలిటరీ సామూహిక మారణకాండ, విధ్వంసకాండకు పాల్పడింది. ఆసుపత్రులు, స్కూళ్ల భవనాలను నేలమట్టం గావించింది. సొరంగాల్లో ఉన్నారంటూ వాటిని ఉప్పునీటితో నింపింది. అమెరికా,బ్రిటన్, జర్మనీ వంటి దేశాలిచ్చిన ఆధునిక ఆయుధాలు హమాస్ ముందు పనికిరాకుండా పోయాయి. అణుబాంబు వేస్తే పీడాపోతుందని ఇజ్రాయిల్ మంత్రి ఎలియాహు అనేవాడు పదే పదే డిమాండ్ చేశాడంటే ప్రతిఘటన వారిని ఎంతగా కలవరపెట్టిందో అర్థం చేసుకోవచ్చు. అదిగో హమాస్‌ను మట్టుపెడతాం ఇదిగో అంటూ కబుర్లు చెప్పారు. బేషరతుగా లొంగిపోతేనే దాడులను విరమిస్తామన్నారు, ఏదీ జరగలేదు. 'బలవంతుడైన సర్పము చలిచీమల చేత చిక్కి చచ్చిన' పరిస్థితి వచ్చింది. వివరాలు రాకుండా మూసిపెట్టారు గానీ ఇజ్రాయిల్ ఉనికిలోకి వచ్చిన 1948 తరువాత అరబ్బులతో జరిపిన యుద్ధాల్లో దేనిలోనూ చవిచూడని నష్టాలను పదిహేను నెలల గాజా ఊచకోతలో సంభవించినట్లు చెబుతున్నారు. ఒక వైపు హమాస్, దానికి మద్దతుగా లెబనాన్‌లో హిజబుల్లా, ఎమెన్‌లో అన్సర్ అల్లా సాయుధులు జరిపిన దాడులు ఇజ్రాయిల్ మిలిటరీని ఉక్కిరిబిక్కిరి చేశాయి, ఆర్థికంగా ఎంతో నష్టపరిచాయి. అందుకే చివరకు కతార్ మధ్యవర్తిత్వంలో కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించక తప్పలేదు. అనేక ఎదురు దెబ్బలు తగిలినప్పటికీ హమాస్ రానున్నరోజుల్లో మరింతగా బలపడుతుందని విశ్లేషిస్తున్నారు. నిజానికి ఇప్పుడు కుదిరిన ఒప్పందంలోని అంశాలను గతేడాది మే నెలలోనే ప్రతి పాదించినపుడు హమాస్ అంగీకరించినా ఇజ్రాయిల్ ముందుకు రాలేదు. అమెరికా కూడా ఒత్తిడి చేసినట్లు నాటకమాడింది తప్ప చేసిందేమీ లేదు. మొత్తంగా చూసినపుడు ఇజ్రాయిల్ లొంగుబాటునే ప్రపంచం ఎక్కువగా చూస్తున్నది. తమ మిలిటరీ నాయకత్వం గురించి ఎన్నో భ్రమలు పెట్టుకున్న సాధారణ ఇజ్రాయిలీ పౌరుల్లో తాజా పరిణామాలను చూసిన తరువాత కలచెదిరిందని వేరే చెప్పనవసరం లేదు. ఒప్పందం గురించి జోబైడెన్ మాట్లాడుతూ తాను గతేడాది ప్రతిపాదించిన అంశాలను ఆనాడు భద్రతా మండలి కూడా ఆమోదించిందని, తాజా ఒప్పందం కూడా అదే మాదిరి ఉందని పేర్కొన్నాడు. కానీ ఇదే పెద్ద మనిషి ఐదుసార్లు అదే భద్రతా మండలిలో కాల్పుల విరణమణ ప్రతిపాదనలపై ఒకటి కాదు ఐదుసార్లు వీటో ప్రయోగించిన అంశం దాస్తే దాగేది కాదు. తన కారణంగానే ఒప్పందం జరిగిందని చెప్పుకుంటున్నాడు. అయితే డోనాల్డ్ ట్రంప్ ఆ ఖ్యాతి పూర్తిగా తనదే అన్నాడు. తాను విజయం సాధించిన తరువాతే ఈ పరిణామాలు జరిగినందున తన ప్రభావమే పని చేసిందని చెప్పుకుంటున్నాడు. ఏడాది పాటు బైడెన్ చేయలేని దాన్ని ఒక్క భేటీతో తమ ప్రతినిధి సాధించినట్లు అతగాడి శిబిరం వర్ణించింది. దీన్లో ఎవరి వాటా ఎంత అన్నది పక్కన పెడితే గుణపాఠాలు ఏం తీసుకుంటారన్నది ప్రశ్న. గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం కుదరటాన్ని ఇజ్రాయిల్ కమ్యూనిస్టుపార్టీ స్వాగతించింది. ప్రారంభం నుంచి ఖైదీలు, అపహరణకు గురైనవారు, నిర్బంధితులు, బందీలు ప్రతి ఒక్కరినీ వదలిపెట్టే విధంగా ఒప్పందం కుదరాలని తాము కోరుకున్నట్లు తెలిపింది. అలాంటి ఒప్పందంతో వేలాది మంది పాలస్తీనియన్ల, వందలాది మంది ఇజ్రాయిలీల ప్రాణాలు నిలుస్తాయని పేర్కొన్నది.ఈ ఒప్పందంతోనే తాము సంతృప్తి చెందటం లేదని, ఆక్రమణ, దిగ్బంధనాలకు స్వస్తి పలుకుతూ పాలస్తీనియన్ల స్వయం పాలిత హక్కు, ఇజ్రాయిల్‌తో పాటు స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటు దిశగా సంప్రదింపులు కొనసాగాలని కోరింది. తక్షణ లక్ష్యంగా గాజా ప్రాంత పునర్‌నిర్మాణం ఉండాలని, యావత్ ప్రపంచం ఆ బాధ్యత తీసుకోవాలని కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి చేసింది.ఒప్పందంలో మిగిలిన వ్యవధిలో లేదా ఖైదీల మార్పిడి ముగిసిన తరువాత మారణకాండను ప్రారంభించ కుండా ఇజ్రాయిల్‌లోని మితవాద ప్రభుత్వాన్ని నిరోధించాలని కోరింది. కాల్పుల విరమణ ఒప్పందంతో ఇజ్రాయిల్‌లోని పాలస్తీనియన్ల మీద దాడులను తీవ్రం గావించేందుకు, పశ్చిమగట్టు ప్రాంతాన్ని ఆక్రమించే అవకాశం ఉందని కమ్యూనిస్టులు హెచ్చరించారు.

# భారత్ పురోగతికి స్పాడెక్స్ నిదర్శనం



గత ఏడాది డిసెంబర్ 30న ప్రారంభించిన స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) మిషన్‌ను 2025 జనవరి 16న భారత్ విజయవంతంగా పూర్తి చేసి చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. దీంతో అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను కలిపే డాకింగ్ ప్రక్రియను చేపట్టగల అమెరికా, రష్యా, చైనాల తర్వాత దేశాల సరసన చేరింది. ఈ విజయంతో ప్రపంచంలో ఈ సాంకేతిక విజయాన్ని సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. అంతరిక్ష చరిత్రలో భారత్ తన పేరును లిఖించుకుంది. 'డాకింగ్‌లో ఇస్రో చేపట్టిన స్పాడెక్స్ మిషన్ విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఈ క్షణాన్ని చూడటం మాకు గర్వంగా ఉంది' అని ఇస్రో పేర్కొంది. ఈ సాంకేతిక పురోగతి అంతరిక్ష రంగంలో భారతదేశ పురోగతిని నొక్కిచెప్పడమే కాకుండా మరింత సంక్లిష్టమైన మిషన్లకు కొత్త అవకాశాలను తెరుస్తుంది. ప్రపంచ అంతరిక్ష సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న దేశస్థానాన్ని బలోపేతం చేస్తుంది. స్పాడెక్స్ స్వదేశీ ఆవిష్కరణలలో భారతదేశం పురోగతికి నిదర్శనం. ఇది ప్రపంచ అంతరిక్ష పటంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసింది. అంతరిక్షంలో 'డాకింగ్' అనే పదం రెండు అంతరిక్ష వస్తువులు (అంతరిక్ష నౌక లేదా ఉపగ్రహాలు వంటివి) కలిసి ఒక నిర్దిష్ట ప్రయోజనం కోసం చేరే ప్రక్రియను సూచిస్తుంది. సరళంగా చెప్పాలంటే రెండు అంతరిక్ష వాహనాలు స్వయంచాలకంగా కనెక్ట్ అయినప్పుడు స్పేస్ డాకింగ్ జరుగుతుంది. ఇది భవిష్యత్ అంతరిక్ష యాత్రలకు కీలకం. ఈ మిషన్ భారతదేశ అంతరిక్ష సామర్థ్యాలలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. భవిష్యత్తులో మరింత సంక్లిష్టమైన, ప్రతిష్ఠాత్మక అంతరిక్ష ప్రయత్నాలకు ఇస్రోను నిలబెట్టింది. స్పేస్ డాకింగ్ టెక్నాలజీలో స్పాడెక్స్ భారత్‌ను గ్లోబల్ లీడర్‌గా నిలబెడుతుంది. అంతరిక్షంలో పెద్ద నిర్మాణాలను అసెంబ్లింగ్ చేయాల్సిన భవిష్యత్ స్పేస్ మిషన్‌లకు ఇది చాలా అవసరం. ఇందులో స్పేస్ స్టేషన్‌లను నిర్మించడం లేదా భారీ పేలోడ్ మిషన్‌లను నిర్వహించడం వంటివి ఉంటాయి. చంద్రుని అన్వేషణ, అంతరిక్ష కేంద్రాల నిర్వహణ వంటి రాబోయే అంతరిక్ష యాత్రలకు స్పేస్ డాకింగ్ ఒక కీలకమైన అవసరం. ఈ మిషన్‌ను విజయవంతంగా నిర్వహించడం ద్వారా ఇస్రో అటానమస్ డాకింగ్‌కు పునాది వేస్తోంది. చంద్రయాన్ 4 వంటి భవిష్యత్ మిషన్లకు ఇది కీలకమైన సామర్థ్యం. గగన్ యాన్ మిషన్, చంద్రుడిపైకి భారతీయ వ్యోమగామిని పంపడం, భారత్ అంతరిక్ష స్పేస్ స్టేషన్ ఏర్పాటు వంటి భారతదేశ ప్రతిష్ఠాత్మక అంతరిక్ష లక్ష్యాలకు మద్దతు ఇవ్వడంలో స్పాడెక్స్ మిషన్ కీలకపాత్ర పోషిస్తుంది. చంద్ర యాత్రలను చేపట్టడం, అక్కడి నుండి నమూనాలను తిరిగి తీసుకురావడం, ఇండియన్ స్పేస్ స్టేషన్ (బిఏఎస్)ను అభివృద్ధి చేయడం వంటి భారతదేశం భవిష్యత్తు ప్రతిష్ఠాత్మక అంతరిక్ష ప్రణాళికలకు ఈ మిషన్ కీలకం. రెండు చిన్న వ్యోమనౌకలను ఉపయోగించి వాటిని సమీకరించడం, డాకింగ్ టెక్నాలజీని అభివృద్ధి చేయడం, ప్రదర్శించడం. డాక్ చేయబడ్డ స్థితిలో కంట్రోల్‌ని డిస్ ప్లే చేయడం. టార్గెట్ చేయబడ్డ స్పేస్ క్రాఫ్ట్ జీవిత కాలాన్ని పొడిగించే సామర్థ్యాన్ని ప్రదర్శించడం. డాక్ చేసిన వ్యోమనౌకల మధ్య విద్యుత్ శక్తి బదిలీని పరీక్షించడం లాంటి లక్ష్యాలను కలిగి ఉంది. స్పాడెక్స్ అనేది పిఎస్ఎల్‌వి ప్రయోగం ద్వారా ప్రయోగించిన రెండు చిన్న వ్యోమనౌకల అంతరిక్షంలో డాకింగ్‌ను ప్రదర్శించడానికి రూపొందించిన తక్కువ ఖర్చుతో కూడిన సాంకేతిక ప్రదర్శన మిషన్. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పిఎస్ఎల్‌వి) – సి60 (స్పేస్ డాకింగ్ ఎక్స్‌పీరిమెంట్) స్పాడెక్స్‌ను శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి 2024 డిసెంబర్ 30న ఇస్రో ప్రయోగించింది. వ్యోమనౌకను విజయవంతంగా ప్రయోగించడంతో మిషన్ ప్రారంభమైంది. ఉపగ్రహ సేవలు, అంతరిక్ష కేంద్రం కార్యకలాపాలు, గ్రహాంతర అన్వేషణ వంటి కీలకమైన సామర్థ్యం ఉన్న వ్యోమనౌకలు లేదా ఉపగ్రహాలను డాకింగ్, అన్‌డాకింగ్ చేయడంలో భారతదేశం సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించడం ఈ అపూర్వ మిషన్ లక్ష్యం. డాకింగ్ ప్రక్రియను అత్యంత కచ్చితత్వంతో నిర్వహించారు. ఈ వ్యోమనౌక 15 మీటర్ల దూరం నుంచి 3 మీటర్ల దూరం వరకు నిరంతరాయంగా కలిసి కచ్చితత్వంతో డాకింగ్ ప్రారంభించి స్పేస్ క్రాఫ్ట్‌ను విజయవంతంగా ప్రవేశపెట్టింది.దీని తరువాత ఉపసంహరణ సజావుగా పూర్తయింది. తరువాత స్థిరత్వం కోసం దృఢత్వం జరిగింది. డాకింగ్ అనంతరం రెండు ఉపగ్రహాలను ఒకే వస్తువుగా సమీకృత నియంత్రణను విజయవంతంగా సాధించి భారత సాంకేతిక నైపుణ్యాన్ని చాటింది. రానున్న రోజుల్లో ఈ వ్యవస్థను మరింత పరీక్షించడానికి శాటిలైట్ సెపరేషన్ క్యాంపెయిన్, పవర్ ట్రాన్స్‌ఫర్ పరీక్షలను నిర్వహించను న్నారు. స్పాడెక్స్ ఉపగ్రహాలలో ఒకటి 15 మీటర్ల వద్ద స్థానాన్ని కలిగి ఉంది. స్పాడెక్స్ మిషన్‌లో రెండు చిన్నఉపగ్రహాలు ఉన్నాయి. అవి ఒకటి సిడిఎక్స్ 01. ఇది ఛేజర్. రెండు ఎస్‌డిఎక్స్ 02 ఇది లక్ష్యం. ఒక్కొక్కటి 220 కిలోల బరువు ఉంటాయి. ఏదైనా వ్యోమనౌక డాకింగ్ సమయంలో ఛేజర్లుగా (క్రియాశీల వ్యోమనౌక) పనిచేయగలదు. సోలార్ ప్యానెల్స్, లిథియం అయాన్ బ్యాటరీలు, పటిష్ఠమైన పవర్ మేనేజ్‌మెంట్ సిస్టం ఉన్నాయి. యాటిట్యూడ్ అండ్ ఆర్బిట్ కంట్రోల్ సిస్టమ్ (ఎఒసిఎస్)లో స్టార్ సెన్సర్లు, సన్ సెన్సార్లు, మాగ్నెటోమీటర్లు, రియాక్షన్ వీల్స్, మాగ్నెటిక్ టార్కర్లు, థ్రస్టర్లు వంటి యాక్చువేటర్లు ఉంటాయి. ఉపగ్రహ కక్ష్యలో డాకింగ్ ప్రక్రియను ప్రదర్శించడానికి అనేక సంక్లిష్ట ప్రక్రియలు ఉన్నాయి. డాకింగ్ తర్వాత రెండు ఉపగ్రహాలు ఒకే స్పేస్ క్రాఫ్ట్‌గా పనిచేస్తాయి. డాకింగ్ విజయాన్ని ధ్రువీకరించడానికి విద్యుత్ శక్తి ఒక ఉపగ్రహం నుండి మరొక ఉపగ్రహానికి బదిలీ చేయబడుతుంది. విజయవంతంగా డాకింగ్, అన్ డాకింగ్ తర్వాత స్పేస్ క్రాఫ్ట్‌ను వేరు చేసి అప్లికేషన్ మిషన్‌లకు ఉపయోగిస్తారు. అన్ డాకింగ్ సమయంలో వ్యోమనౌకను వేరు చేయడం ద్వారా వారి ప్రైవేట్ పేలోడ్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. ఈ పేలోడ్లు అధిక రిజల్యూషన్ చిత్రాలు, సహజ వనరుల పర్యవేక్షణ, వృక్ష అధ్యయనాలు, కక్ష్య రేడియేషన్ పర్యావరణ కొలతలను అందిస్తాయి. డాకింగ్ మెకానిజం, నాలుగు కెమెరాలు, డాకింగ్ సెన్సార్లతో కూడిన సెట్. పవర్ ట్రాన్స్‌ఫర్ టెక్నాలజీ, స్వదేశీ స్వయంప్రతిపత్తితో డాకింగ్ సాంకేతికత, స్పేస్ క్రాఫ్ట్‌ల మధ్య స్వయంప్రతిపత్త కమ్యూనికేషన్ కోసం ఇంటర్ శాటిలైట్ కమ్యూనికేషన్ లింక్ (ఐఎస్ఎల్), ఇతర వ్యోమనౌకల స్థితిని తెలుసుకోవడానికి ఇన్‌బిల్ట్ ఇంటెలిజెన్స్‌తో జతచేయబడింది. ఇతర వ్యోమనౌకల సాపేక్ష స్థానం, వేగాన్ని నిర్ణయించడానికి జిఎన్ఎస్ఎస్ ఆధారిత రిలేటివ్ ఆర్బిట్ డెసిషన్ అండ్ ప్రొపరేషన్ (ఆర్ఓడిపి) ప్రాసెసర్ ఉంది. హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ డిజైన్ వాలిడేషన్ టెస్టింగ్ రెండింటికీ సిమ్యులేషన్ టెస్ట్ బెడ్స్ ఉన్నాయి.

# భాషా సౌందర్యానికి నిలువటద్దం



వావిలికొలను సుబ్బారావు తెలుగు సాహిత్యంలో అమూల్యమైన కీర్తిని పొందిన మహాకవి, అనువాదకుడు, మరియు భక్తిమార్గానికే అంకితమైన మహనీయుడు. ఆయనను తెలుగులో "ఆంధ్ర వాల్మీకి" అని గౌరవంగా పిలుస్తారు. వాల్మీకి రామాయణాన్ని తెలుగులోకి అనువదించి, భక్తి శ్రద్ధతో అక్షరరూపం ఇచ్చిన ఆయనకు ఈ ఘనత దక్కింది. ఆయన రచనలు తెలుగు భాషా సౌందర్యానికి నిలువుటద్దంగా, భక్తి చైతన్యానికి పునాది రాళ్లుగా నిలిచాయి. వావిలికొలను సుబ్బారావు 1863 జనవరి 23న ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ ప్రాంతంలోని ప్రొద్దుటూరు పట్టణంలో జన్మించారు. ఆయన కుటుంబం సాంప్రదాయ సంస్కృతికి ప్రతిబింబంగా ప్రసిద్ధి. ఆయన విద్యాభ్యాసం సంస్కృత పాఠశాలలలో సాగింది. సంస్కృత భాష, శాస్త్ర గ్రంథాలు, ధార్మిక సాహిత్యంపై ఆయనకు చిన్న వయస్సు నుంచే గొప్ప ఆసక్తి ఉండేది. ఆయన మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో ఆంధ్ర పండితుడిగా సేవలు అందించారు. విద్యారంగంలో పనిచేయడంతో పాటు, సాహిత్య రంగానికి ఆయన అనేక గ్రంథాలను అందించారు. జీవితాంతం ఆయన భక్తి మార్గానికే కట్టుబడారు. సంసారంలోనుండి విముక్తిని కోరుతూ, చివరికి ఆయన వైరాగ్య జీవితం స్వీకరించారు. గోచీ ధరించి, రామనామ స్మరణతో తపస్సు చేశారు. వావిలికొలను సుబ్బారావు అనేక పుస్తకాలు రచించి, తెలుగు సాహిత్యాన్ని భగవద్భక్తి, తాత్వికత, సామాజికతలతో పటిష్టం చేశారు. ముఖ్యంగా వాల్మీకి రామాయణాన్ని తెలుగు ద్విపద రూపంలో అనువదించి "మందరం" అనే పేరుతో ప్రజలకు అందించారు. ఈ అనువాదం సాంప్రదాయ భక్తి తాత్వికతలకు బలమైన అద్దుకట్టయింది. భాషా సామర్థ్యం, కవిత్వ శక్తి, మరియు భావప్రాప్తి కారణంగా ఈ గ్రంథం తెలుగు సాహిత్యంలో అపూర్వ మైంది. శ్రీకృష్ణలీలా మృతము గ్రంథంలో శ్రీకృష్ణుని జీవితంలోని లీలలను భక్తిభావంతో తెలుగులో వర్ణించారు. ఇది భగవద్గీతను మరింత సరళంగా, అందమైన వచనంలోకి తీసుకురావడంలో ఆయన ప్రతిభను చాటింది. భగవద్గీతను ద్విపదలలో రచించి, సామాన్యులకు కూడా అందుబాటులోకి తెచ్చారు. ఈ రచనలో తాత్విక చింతన, భక్తి భావం చక్కగా మిళితమై ఉన్నాయి. ఆర్య సమాజం సిద్ధాంతాలపై ప్రత్యేకమైన రచనలు చేశారు. ధార్మికత మరియు ఆధ్యాత్మికతపై వీటి ప్రభావం ఎంతగానో ఉంది. ఒంటిమిట్ట రామాలయాన్ని పునరుద్ధరించడానికి విరాళాలు సేకరించే ఉద్దేశ్యంతో టెంకాయ చిప్ప శతకం శతకాన్ని రచించారు. భక్తి, వినోదం, మరియు దాతృత్వ స్ఫూర్తిని కలిపి రచించిన ఒక అద్భుత శతకంగా ఇది నిలిచింది. మహాభారతంలోని సుభద్రా అర్జునుల కథ ఆధారంగా రాసిన నాటకం సుభద్రా విజయం నాటకం. ఈ నాటకం భక్తి, ప్రేమ, మరియు ధర్మాల సమ్మేళనంతో ఆకట్టుకుంటుంది. వావిలికొలను సుబ్బారావు రచనల్లో భక్తి ప్రధాన పాత్ర పోషించింది. రామాయణం, భగవద్గీత వంటి శ్రేష్ఠ గ్రంథాలను భక్తి భావంతో తెలుగు ప్రజలకు పరిచయం చేశారు. ఆయన రచనలు సాంప్రదాయ భాషలో ఉండి కూడా ఎంతో సరళమైన రూపంలో ప్రజల హృదయాలను తాకాయి. ఒంటిమిట్ట రామాలయ పునరుద్ధరణ వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భగవద్గీత వంటి గ్రంథాల ను సులభంగా అర్థం అయ్యే విధంగా అనువదించడం ద్వారా ఆయన తాత్విక ఆలోచనలను సామాన్య ప్రజలకు అందించారు.వాల్మీకి రచించిన రామాయణం భారతీయ సాంప్రదాయానికి ఎలా మూర్తిరూపమో, వావిలికొలను సుబ్బారావు రాసిన "మందరం" తెలుగు భాషా సంపదకు అలాగే మూర్తిరూపం. ఆయన కృషికి గానూ ప్రజలు ఆయనను "ఆంధ్ర వాల్మీకి" అని గౌరవించారు. 1936 ఆగష్టు 1న ఆయన మరణించినప్పటికీ, ఆయన రచనలు తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. ఈ గ్రంథాలు నేటికీ భక్తి సాహిత్యంలో ఓ మైలురాయిగా నిలుస్తున్నాయి. వావిలికొలను సుబ్బారావు రచనలు, వ్యక్తిత్వం, మరియు ఆధ్యాత్మిక జీవితం మనకు స్ఫూర్తిదాయకం. ఆంధ్ర వాల్మీకిగా ఆయన తెలుగుకు చేసిన సేవలు భవిష్యత్ తరాల కోసం ప్రేరణగా నిలుస్తాయి.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి వార్డు ప్రతి ఊరు బాగు చేసుకుందాం





## నిరుపేద కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

### గత పాలకుల పాలనలో పడకేసిన పట్టణాభివృద్ధి

### ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఊరు ప్రతి వార్డు బాగు చేసుకుందామని,నిరుపేదలందరికీ ప్రభుత్వ ఫలాలు అందించడమే లక్ష్యంగా మన ప్రభుత్వం ముందడుగు వేస్తుందని బుధవారం వనపర్తి ప్రజా పాలన సభలో మ్మెల్యే మెగారెడ్డి ఆంన్నారు. వనపర్తి మున్సిపాలిటీలలోని నిరుపేద కూలీలకు సైతం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధి చేకూరేలా రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి అమలయ్యే విధంగా చూస్తామని వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు.బుధవారం వనపర్తి పట్టణంలోని 13, 14 19,, 20, 21, 22, 23, వార్డులలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు.వనపర్తి పట్టణంలోని వార్డులలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల పరిశీలనలో పట్టణంలోనూ నిరుపేద కూలీలు ఉన్నారని గుర్తించామని, ఇందుకు సంబంధించి పట్టణాలలో ఉన్న నిరుపేద కూలీలకు సైతం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి.ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అమలయేలా చూస్తామని ఎమ్మెల్యే అన్నారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలోపట్టణాలు, గ్రామాలు పూర్తిగా నిర్వీర్యమైపోయాయని, నాయకులు దోచుకుని దాచుకున్నారే తప్ప నిరుపేద ప్రజల గురించి పట్టించుకోలేదని విమర్శించారు.పదేళ్లలో ఏ ఒక్కరికి ఒక రేషన్ కార్డు కూడా జారీ చేయలేదని,నేటి ప్రజా పాలన గ్రామసభల్లో వందలాదిగా రేషన్ కార్డులకు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయని పేర్కొన్నారు.గ్రామాలలో ఏడాదికో 10 ఇండ్లు నిరుపేదలకు అందించిన బడుగు బలహీన వర్గాలకు లబ్ధి చేకూరేదని, వీటిపై దృష్టి సారించకుండా సొంత లాభం చూసుకు న్నారన్నారు.గ్రామాల్లోని నిరుపేదలు గత ప్రభుత్వ పాలనలో పదేళ్లుగా దగాపడ్డారని నేడు ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందుతాయని అన్నారు.రైతు భరోసా భూమిలేని నిలుపేదలకు అందించే రూ 12,000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల అందజేతకు సంబంధించి నేడు జరుగుతున్న గ్రామసభల్లో ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.అధికారులు తయారుచేసిన జాబితాలో కొందరు పేర్లు ఉండొచ్చు ఉండకపోవచ్చునని అలాంటివారు ఎలాంటి నిరాశకు గురి కాకుండా నేడు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.ఇందిరమ్మ రాజ్యంలో బడుగు బలహీన వర్గాలకు పూర్తిస్థాయిలో ప్రజా పాలన అందించే ఉద్దేశంతోనే ప్రభుత్వం ముందుకెళుతుందని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల ఫలితాలు అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, జిల్లా స్థానిక సంస్థల అదనం కలెక్టర్ సంచిత గంగ్వార్ ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కౌన్సిలర్లు బ్రహ్మం చారి వెంకటేష్, చంద్రకళ ఎల్ఐసి కృష్ణ, చీర్ల సత్యం, నందిమల్ల భువనేశ్వరి శ్యామ్, వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా మోదీపాలన

## బిజెపి నాయకులు సబిరెడ్డి, పురుషోత్తం రెడ్డి



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :** బుధవారం వనపర్తి మండలం మెంటేపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు వెంకటేష్ అధ్యక్షతన సంవిధాన్ గౌరవ అభియాన్ లో భాగంగా ఎస్సీ కాలనీ లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ బిజెపి పార్టీకి బాబాసాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే శిరోధార్యమని కానీ కాంగ్రెస్ పార్టీ ఏనాడు అంబేద్కర్ ని, రాజ్యాంగాన్ని గౌరవించలేదని దేశంలో 20 బిజెపి పాలిత రాష్ట్రాల్లో నిర్దిష్ట సమయంలో స్థానిక ఎన్నికలు జరుగుతున్నాయని తెలంగాణలో మాత్రం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తి అయిన ఎన్నికలు నిర్వహించట్లేదని ఎద్దేవా చేశారు.

సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలోడా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ మైనార్టీ బడుగు బలహీన అణగారిన వర్గాల అభ్యున్నతికై స్వచ్ఛభారత్,బేటి బచావో,బేటి పడావో, సుకన్య సమృద్ధి యోజన,కిసాన్ సమ్మాన్ నిధి, ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి అన్న యోజన పీఎం గరీబ్ కళ్యాణ్ యోజన జన్ ధన్ అకౌంట్ స్టార్టప్ ఇండియా మేక్ ఇన్ ఇండియా ఆత్మ నిర్వర్ భారత్ జాతీయ ఉపాధి హామీ పథకం వైకుంఠధామాలు హరిత హారాలు గ్రామీణ సడక్ యోజన పీఎం ఆవాస్ యోజన ముద్ర యోజన విశ్వకర్మ యోజన ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ దీదిడ్రోన్ యోజన వంటి వందలాది సంక్షేమ పథకాల అమలుతో గత పదేళ్ళలో 25 కోట్ల పేదలు బీదరికం నుంచి బయటపడ్డారని కరోనాతో అతలాకుతమైన ప్రపంచంలో అనేక దేశాల అధ్యక్షులు ప్రధాన మంత్రులు రాజీనామా చేశారని కానీ కరోనాకు ఎదురొడ్డి నిలిచి దేశీయంగా రెండు కరోనా వ్యాక్సిన్లు ఉత్పత్తి తో 120 కోట్ల మందికి రెండు డోసుల ఉచిత వ్యాక్సిన్, మానవతా దృక్పథంతో ప్రపంచ దేశాలకు ఉచిత వ్యాక్సిన్ అందించాడని 2020 నుండి 2029 వరకు దేశంలోనే 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్ అందిస్తున్నారని కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగం అంటే గాంధీల కుటుంబమని బిజెపికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే సర్వోన్నతమైనదని పేర్కొన్నారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వనపర్తి మండల ఇన్చార్జి పెద్దిరాజు మెంటే పల్లి మాజీ సర్పంచులు బారయ్య రామకృష్ణ శక్తి కేంద్రం ఇంచార్జి తిరుమలయ్య బూత్ కమిటీ అధ్యక్షుడు అధ్యక్షులు మంద సోమన్న తిరుమలేష్ అంజి రాముపెద్ద ఎత్తున గ్రామంలోని మహిళలు రైతులు యువకులు పాల్గొన్నారు

# విజయవంతంగా ప్రజా పాలన



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** రామగుండం కార్పొరేషన్ 3 వ డివిజన్ లో ప్రజా పాలన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ మేరకు బుధవారం ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ లోని అంబేద్కర్ భవనంలో కాంగ్రెస్ పార్టీ 3 వ డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మూడవ డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఇందిరమ్మ ఇళ్ల కొరకు రేషన్ కార్డు ల కొరకు దరఖాస్తులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత



## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు మల్లెపల్లి జగన్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం తోటపల్లి గ్రామానికి చెందిన జోగు బంగారయ్య, జోగు మహేష్, జోగు నాగమ్మ, జోగు శ్రీపతి, గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. అలాగే ప్రమాదంలో గాయపడ్డ శ్రీపతి హైదరాబాదులో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు ప్రముఖ న్యాయవాది మల్లెపల్లి జగన్ తోటపల్లిలోని ప్రమాదంలో మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలుపుతూ, మృతుల కుటుంబలకు 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. అలాగే చికిత్స పొందుతున్న జోగు శ్రీపతి కుటుంబానికి తన వంతు సహాయం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో, ప్రముఖ న్యాయవాది ఎముకల జంగయ్య, కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తోటపల్లి అనిల్ కుమార్, గుండూరు చంద్రయ్య, ప్రవీణ్ కుమార్, జోగు బందిగేయ, మృతుల కుటుంబ,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో మంచి ఫలితాలను సాధిద్దాం




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** బుధవారం వనపర్తి మండలము చిట్యాల గ్రామపంచాయతీ కార్యాలయంలో చిట్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించబడింది. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, సరైన వసతులు కల్పిస్తున్నప్పటికీ, ఫలితాలలో గొప్పగా రాణించకపోవడం పైచర్చించి,విద్యార్థులపై శ్రద్ధ వహించడానికి వారిని చదువు పట్ల శ్రద్ధ వహించడానికి, పాఠశాలలో వారు ప్రవర్తిస్తున్నా విదానాన్ని తల్లిదండ్రులతో విస్తృతంగా చర్చ జరిగింది, తల్లిదండ్రుల నుంచి సపోర్ట్ కావాలని ప్రధానోపాధ్యాయులు కోరారు.ఈ కార్యక్రమానికి పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్య లో హాజరు అయినారుఅని చిట్యాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ



## 25 కిలోల బియ్యం అందజేత

**అగ్నిధారన్యూస్, ( రామగుండం):** రామగుండం నియోజకవర్గం 8 ఇంక్లైన్ కాలనీ మారేడుబాక కు చెందిన సమతా ఫౌండేషన్ సభ్యులు రామగుండం కార్పొరేషన్ నేతకాని కుల సంఘం నాయకులు కుమ్మరి మల్లేష్, కుమ్మరి నారాయణ, కుమ్మరి మహేందర్ ల మాతృమూర్తి కుమ్మరి రాజమ్మ (80) ఇటీవల అనారోగ్యం మృతి చెందారని తెలుసుకున్న సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ తమ పెద్దపల్లి జిల్లా కమిటీ సభ్యులతో కలిసి బుధవారం నాడు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రాజమ్మ చిత్రపటానికి పూలమల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మృతిరాలి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ రాజమ్మ మృతి తీరని లోటని, వారి కుటుంబానికి సమత సైనిక దళ్ సమతా ఫౌండేషన్ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా నింపారు. తక్షణ సాయంగా 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా నాయకులు దుర్గం విశ్వనాథ్. మీసాల ఐలయ్య ఎన్టీపీసీ పట్టణ కమిటీ సభ్యులు జుమ్మిడి అశోక్.చీమల ఆనంద్. చందనగిరి శివ ప్రసాద్.ఆత్రం హరీష్ మృతురాలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హాలో మాదిగ - చలో హైదరాబాద్..



## లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.

**అగ్నిధార న్యూస్, మేడిపల్లి మండలం, జనవరి 22:** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కార్యక్రమంలో ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన డప్పు వేసుకొని ఫిబ్రవరి 7న హైదరాబాద్ తరలి రావాలని మేడిపల్లి మండల కేంద్రంలో మాదిగ కుల సంఘాల ముఖ్య నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో మేడిపల్లి తెలంగాణ అంబేద్కర్ మండలం అధ్యక్షుడు బంగారు దీపక్ అన్నాడు. బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అంటరానితనంతో బాధపడుతున్న కులాలను షెడ్యూల్ క్యాస్ట్ గా రాజ్యాంగంలో పొందుపరిచి, షెడ్యూల్ క్యాస్ట్ లో ఉన్న 59 కులాలు అభివృద్ధి చెందాలని విద్యా, ఉపాధి, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లను కల్పించడం జరిగింది. అలాంటి రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్ క్యాస్ట్ లోని ఒక కులానికి పరిమితమవుతున్న నేపథ్యంలో రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్ క్యాస్ట్ లోని అన్ని కులాలకు జనాభా ప్రాతిపదికన అందాలనే సామాజిక న్యాయం కొరకు ఎస్సీ వర్గీకరణ చేయాలని గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నిరంతర పోరాటం చేయడం జరుగుతుంది. నిరంతర పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ అనేది సామాజిక న్యాయం అని చెప్పి సుప్రీంకోర్టు రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంగా ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన డప్పు వేసుకొని హైదరాబాదు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు డప్పు ప్రేమ్ సాగర్, ప్రధాన కార్యదర్శి మకిలి సురేష్. ఎర్ర జగన్ . ప్రణయ్. నరేష్. అనిల్. నాగేందర్. సుధీర్. సాయి. నితిన్. అజయ్. ప్రదీప్. నిఖిల్. రాకేష్ నితిన్. శశి. చైతన్య. బడుగు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ లెవల్ మార్కెటింగ్ స్కీమ్ లతో అప్రమత్తంగా ఉండాలి.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తతే ఆయుధం

## .: పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్.,



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీలెవల్ మార్కెటింగ్ స్కీమ్ ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ఒక ప్రకటనలో సూచించారు. ప్రజల సొమ్ము దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు రోజురోజుకు కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగా చేసుకునేందుకు కొత్త పద్ధతులను ప్రయోగిస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే మల్టీలెవల్ మార్కెటింగ్ స్కీమ్ లతోపాటు క్రిప్టో కరెన్సీ, ఆగ్రో గార్మెంట్స్, హెర్బల్ అండ్ హెల్త్, గృహ పరికరాలు వంటి వాటిపైన పెట్టుబడులు పెట్టి అధిక మొత్తంలో లాభాలు గడించవచ్చు అని నమ్మించి ప్రజల నుంచి డబ్బులను దోచేస్తున్నారన్నారు. ఈ స్కీమ్ ల ప్రధాన లక్ష్యం విలాసవంతమైన వస్తువులు అందజేస్తామని, సొంత ఇంటి కలను నెరవేరుస్తామని, విదేశీ యాత్రలకు పంపిస్తామని మోసపూరితమైన వాగ్దానాలతో ఈ స్కీమ్లను నిర్వహిస్తున్న సైబర్ నేరగాళ్లు మొదటగా కొంత డబ్బుతో ప్రాథమిక సభ్యత్వాన్ని కల్పిస్తారన్నారు. సభ్యత్వం పొందిన వారితో మరికొంతమందిని చేర్పిస్తే పెద్ద మొత్తంలో డబ్బులు వస్తాయని ప్రజలను ప్రలోభపెడుతూ కోట్లలో డబ్బులు కొల్లగొట్టడం ఈ స్కీమ్ ల ప్రధాన లక్ష్యమన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలని ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రకటనలను నమ్మి మోసపోవద్దని, ఇలాంటి స్కీమ్ ల పట్ల నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి వాటిని నియంత్రించాలంటే వాట్సప్ యాప్, టెలిగ్రామ్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాలో వచ్చే అనుమానిత లింకులను, %ఖుజూఎ టఱశ్రీవం%, అప్లికేషన్స్ ను ఎవరు కూడా ఓపెన్ చేయడం కానీ, ఇన్స్టాల్ చేయడం కానీ చేయవద్దన్నారు. సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోయినట్లుగా భావిస్తే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. సమీప పోలీస్టేషన్ లలో కానీ పిర్యాదు చేయాలన్నారు. లేదా కమీషనరేట్ సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న సైబర్ క్రైమ్ పోలీస్టేషన్లోనైనా బాధితులు ఫిర్యాదు చేయవచ్చున్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలంలోని మెదక్ పల్లి గ్రామానికి చెందిన నిరుపేద శానమోని రాజమ్మ(75) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్నా తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి మృతు రాలి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.అనంతరం గ్రామానికి చెందిన కసిరెడ్డి విజేందర్ రెడ్డి 2500 రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో, కసిరెడ్డి సుధాకర్ రెడ్డి, విష్ణు గౌడ్, నరేందర్ గౌడ్, జనార్దన్ రెడ్డి, నరేష్ గౌడ్, శానమోని పర్వతాలు, శానమోని కృష్ణ, అల్వాల రవీందర్ గౌడ్, డి కృష్ణ, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మున్సిపాలిటీకి గత ప్రభుత్వంలో అప్పటి ఐ టి శాఖ మంత్రి కె టి ఆర్,గత ప్రభుత్వం లో మంజూరు చేసిన 10 కోట్ల టి యు ఎఫ్ ఐ డి సి నిధులలో భాగంగా కల్వకుర్తి మున్సిపల్ పరిధి 6వ వార్డు సిలర్ పల్లి లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అదేవిధంగా పనులను నాణ్యతగా మరియు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో, పుట్ట శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, సూరి, మల్లేష్, పరమేష్, శేఖర్, కుంభం కృష్ణయ్య, మరియు గ్రామ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు సరఫరాకు అంతరాయం

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్లి మహమ్మదాబాద్:** కులక్చర్ల మండలం లోని పుట్టపహాడ్ లో గల సబ్ స్టేషన్ నుండి నంచర్లగేట్ వరకు 33కేవి విద్యుత్తు లైన్ పనుల చేస్తున్నందున గండీడ్, మహమ్మదాబాద్ మండలాల్లో గురువారం ఉదయం10గం.ల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని డి ఈ మద్దిలేటి తెలిపారు. సింగిలే ఫేస్విద్యుత్తు సరఫరా ఉంటుదని రైతులు సహకరించాలని కోరారు.

# భూఅక్రమణదారులకు రైతు భరోసా నిలిపి వేయాలి.

## భూఅక్రమణ దారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి.

## రెవెన్యూ రికార్డు లలో తిరిగి మా పేర్లు నమోదు చేయండి.

## మడిపల్లి గ్రామ సభలో రెవెన్యూ అధికారుల కు బాధిత కుటుంబ సభ్యులు తౌడుపునూరి రమేశ్ కుమార్ విజ్ఞప్తి.

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** తమ భూములను అక్రమంగా పట్టా చేసుకున్న వారికి రైతు భరోసా నిలిపి వేయాలని, భూ ఆక్రమణ దారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, పాత రెవెన్యూ రికార్డు ల ఆధారంగా తిరిగి మా పేర్లు నమోదు చేయాలని కోరుతూ బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని మడిపల్లి గ్రామ పంచాయతీ వద్ద జరిగిన గ్రామ సభలో రెవెన్యూ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని బాధిత కుటుంబానికి చెందిన తౌడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. మడిపల్లి గ్రామం లో తమ నాన్న తౌడుపునూరి రాజయ్య, వారి పెద నాన్న బార్య కీ.శే. తౌడుపునూరి రత్నమ్మ లకు సర్వే నెంబర్ 56 మరియు 57 లలో ఉన్న 2 ఎకరాల 8 1/2 గుంటలు వ్యవసాయ భూమి ని అదే గ్రామానికి చెందిన మహ్మద్ మిస్బాయొద్దిన్ మరియు కొక్కుల శంకర్ లు అక్రమంగా పట్టా చేసుకున్నారని, దీని పై ఎన్నో సార్లు రెవెన్యూ అధికారుల కు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, ఇప్పటివరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అట్టి అక్రమ పట్టాను రద్దు చేసి రెవెన్యూ రికార్డుల లలో తిరిగి మా పేర్లు పాత రికార్డు ల ఆధారంగా నమోదు చేసి, అక్రమణ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇట్టి ఆక్రమణ దారులకు రైతు భరోసా నిలిపి వేయాలని కోరుతూ రెవెన్యూ అధికారుల కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆయన ఒక ప్రకటన లో పేర్కొన్నారు.



# ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

## టాస్క్ సిఓఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి

## టాస్క్ సిఇఓ శ్రీకాంత్ సిన్హా.




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** హైదరాబాదులోని టాస్క్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన యు బి ఎస్ కంపెనీలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు నియామక పత్రాలు టాస్క్ సీ ఓ ఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి, టాస్క్ సి ఇ ఓ శ్రీకాంత్ సిన్హా చేతుల మీదుగా ని యామక పత్రాలు విద్యార్థులకు అందజే యడం జరిగింది. ఈ సందర్భంగా టాస్క్ సీ ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి మాట్లా డుతూ,తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో రెండు నెలల పాటుదాదాపు 300 మంది ఈ డబ్లు ఎస్ కేటగిరి విద్యార్థులకు టెక్నికల్ సాఫ్ట్ స్కిల్ విభాగాలలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగి ందని ఆయన అన్నారు .తర్వాత.ప్రముఖ యు బి ఎస్ కంపెనీ నిర్వహించిన ఇంటర్వ్యు ప్రక్రియ ద్వారా నైపుణ్యం కల్గిన 63 మంది విద్యార్థులు ఆరు లక్షల వార్షిక ప్యాకేజీతో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కోసం 300 మంది ఈ డబ్ల్ ఎస్ కేటగిరి విద్యార్థులకు నిర్వహించిన ఇంటర్వ్యూ ప్రక్రియలో,ఎంపికైన 63 మంది విద్యార్థులకు బుధవారం టాస్క్ కార్యాలయంలోటాస్క్ సి.ఇ.ఓ శ్రీకాంత్ సిన్హా టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అర్హత పొందిన వారికి పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో టాస్క్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అర్హులైన పేదవారికి ప్రభుత్వ పథకాలు



## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండలం లోనీ రాచూర్ గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా నిర్వహించిన రెండవ రోజు గ్రామసభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సభలో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు కృషి చేస్తుంది అని అన్నారు.ప్రజా పాలనలో నిజమైన అర్హులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాలి అని, లిస్టు లో పేరు లేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో, మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ యాదవ్,ఎంపీడీవో ,మరియు పడ కంటి వెంకటేష్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# డివిజన్ లో ప్రజాపాలన



**అగ్నిధారన్యూస్ 8 ఇంక్లైన్ కాలనీ/ గోదావరిఖని :** బుధవారం 18వ డివిజన్ ప్రజాపాలన కార్యక్రమంలో బాదే అంజలి కార్పొరేటర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆర్వో ఆంజనేయులు, అంజలి, ప్రభాకర్, డివిజన్ అధ్యక్షులు ముక్కెర రాజు,మొగిలి ,భాను ప్రసాద్ ,రజిత, శ్రీనివాస్, సారయ్య, అభిషేక్ ఆర్పీలు రామ, మీనా, మోతే శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెల్లి రాజిరెడ్డి హాజరై మాట్లాడుతూ గత పాలనలో లబ్ధిదారులను మోసం చేశారని పది సంవత్సరాలు కాలయాపన చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ సమయంలోనే ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డ్ లేని వారికి రేషన్ కార్డులు అందజేయడం జరుగుతుందని అన్నారు రాని నిర్వచనా పడకుండా ప్రతి లబ్ధిదారునికి వచ్చే విధంగా మక్కాన్సింగ్ ఆధ్వర్యంలో కృషి చేస్తామని మారేల్లి రాజిరెడ్డి తెలిపారు కార్యక్రమంలో డివిజన్ ప్రజలు వివిధ పార్టీగా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు



## మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభకు ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ సభలో ప్రజలను ఉద్దేశించి జిల్లెల్ల రాములు మాట్లాడుతూ,అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని అన్నారు.లబ్ధిదారుల లిస్టులో పేర్లు లేనివారు ఉంటే పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.దరఖాస్తులను పరిశీలించి అర్హులకే పథకాలు అందించేటట్లు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు, గత పాలకుల నిర్లక్ష్యం వలన సంక్షేమ పథకాలు అర్హులకు అందలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎంపీడీఓ వెంకట్ రాములు, గ్రామ కార్యదర్శి తిరుపతయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొమ్మగోని రవి గౌడ్, నాప మల్లయ్య, ఎముక లావణ్య రవి, గుమ్మకొండ నాగమ్మ మహేందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సభ ఇంచార్జ్ అధికారులు రమేష్, ప్రసన్న లతో పాటు పలు శాఖల అధికారులు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** అయోధ్యలోని బాల రాముని విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమం పూర్తయి సంవత్సరం అయిన సందర్భంగా మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు భజనలు చేశారు. స్థానిక మహిళా మండలి సభ్యులు భజనలు చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు వేణు గౌడ్, ప్రధాన కార్యదర్శి దస్తయ్య, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# కొలింపల్లి వాసికి వాణిజ్య పన్నుల శాఖ లో ఉద్యోగం

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :** మహమ్మదాబాద్ మండలం కొలింపల్లి గ్రామానికి చెందిన ఎ. ప్రవీణ్ కుమార్ గ్రూప్ 4 ఉద్యోగం సాధించారు . మహబూబ్ నగర్ వాణిజ్య పన్నుల శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా విధుల్లో చేరారు. కష్టపడితే ఫలితం తప్పక ఉంటుందని ఈ యువకుడు రుజువు చేశాడు.మారుమూల ప్రాంతానికి చెందిన విద్యార్థి ఎంతో కష్టపడి చదివి ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు, కుటుంబ సభ్యులు అతడిని అభినందించారు.

# అర్హులైన వారికే సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి..!

## బీ. ఆర్. ఎస్ నాయకుల డిమాండ్

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరిట నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నది ఎందుకోసమో.. అర్థం కానీ పరిస్థితి నెలకుందని బీ. ఆర్. ఎస్ నాయకులు ఆరోపించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజా పాలన గ్రామ సభలు లబ్ధిదారుల ఎంపిక కోసమే నిర్వహిస్తున్నాం అని చెబుతున్నప్పటికి ఈ గ్రామ సభల్లో అర్హులైన వారి పేర్లు అంటూ తెలియజేస్తూ చదువుతున్నారే తప్పా.. వీళ్ళే అర్హులు అంటూ ప్రకటించక పోవడం శోచనీయమన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో అర్హులైన వారు ఎందరో ఉన్నప్పటికి అందులో చాలా మంది పేర్లు అర్హులైన వారి జాబితాలో లేకపోవడం విడ్డోరంగా ఉందన్నారు. ఇంతకీ ఈ సంక్షేమ పథకాలకు సంబందించిన అర్హులైన వారి జాబితా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికి, వారి సానుభూతి పరులకు అనుకూలంగా తయారు చేసినట్లు ఉందని ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన వారంటు జాబితాలో పేర్లు చదువుతున్నారే తప్పా.. పలానా గ్రామంలో ఇంత మందికి ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందని వెల్లడించకుండ గొప్యాంగా ఉంచడంలో అంతర్యామేమిటి అని ప్రశ్నించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైతే ఒక్క కమాన్ పూర్ మండలంలోనే 3,145 మంది ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం దరఖాస్తులు చేసుకున్నారని వెళ్ళాడించారు. అసలు విషయం ఏమిటంటే నియోజకవర్గంలో 200 కు పైగా గ్రామ పంచాయతీలు ఉంటే గ్రామ పంచాయతీకి కనీసం 20 ఇందిరమ్మ ఇండ్లు కూడ మంజూరయ్యే అవకాశాలు లేవని స్పష్టం చేశారు. ఈ వాస్తవిక పరిస్థితిని దాచి ప్రజా పాలన గ్రామ సభల్లో అర్హుల జాబితా చదువుతూ.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయానే ఆశ కల్పిస్తూ గారడీ విద్యను ప్రదర్శిస్తూ.. ప్రజలను మభ్యపెడుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా.. నిజమైన అర్హులైన వారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో బీ. ఆర్. ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ శంకర్, మాజీ జడ్. పీ. టీ. సీ మేకల సంపత్ యాదవ్, మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మహిళ విభాగం అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, నాయకులు గుర్రం లక్ష్మిమల్లు, పెండ్లి నారాయణ, మచ్చ గట్టయ్య, రాచకొండ రవి,పోలుదాసరి సాయి కుమార్, మాచిడి శంకర్, ఎలాబోయిన రామ్మూర్తి, తోట రాజ్ కుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన.. ఆగ్రహం మధ్య...ప్రజా పాలన గ్రామ సభలు..!

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండలంలో ప్రజా పాలన గ్రామ సభ బుధవారం గుండారం, గొల్లపల్లి, రొంపికుంట గ్రామాల్లో అధికారులు నిర్వహించారు. ఈ గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల్లో ముందుగా అధికారులు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన వారి పేర్ల జాబితాను చదివి వినిపించారు. ఇందులో భాగంగా గుండారం లో ముదాం భాగ్య అనే మహిళ తాను ఉపాధి హామీ పథకంలో గత ఏడాది 20 రోజులకు పైగా పని చేశాను.. మాకు గుంట వ్యవసాయ భూమి కూడ లేదు. కానీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అర్హులైన వారి పేర్ల జాబితాలో తన పేరు లేకపోవడం పై విస్మయం చెంది అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా తనకు అర్హులైన వారి పేర్ల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అధికారులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే గొల్లపల్లి గ్రామంలో మాత్రం ప్రజా పాలన గ్రామ సభలో ప్రజలు ఇది లబ్ధిదారుల జాబితా కాదని, దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను





మాత్రమే చదివి వినిపించారని ఇందులో ఆ పథకాలు ఎవ్వరికి ఇస్తారో.. లేదో అని చర్చించుకున్నారు. అలాగే రొంపికుంట ప్రజా పాలన గ్రామ సభ లో వివిధ సంక్షేమ పథకాల అర్హులైన వారి పేర్ల జాబితా చదివిన సమయంలో అభ్యంతరాలను ప్రజలు వ్యక్తం చేశారు. దీంతో అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది. ప్రధానంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హులైన వారి పేర్ల జాబితా చదువుతున్నప్పుడు.. దళిత సామాజిక వర్గానికి సంబంధించిన వారి ఒక్కరి పేరు కూడ లేకపోవడంతో అధికారుల పై ఆ సామాజిక వర్గం నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. ఆందోళన చేస్తూ.. ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పోలీసులు జోక్యం చేసుకుని ఆందోళన పెద్దగా మారకుండా సముదాయించారు. ఇది ఇలా ఉండగా దళిత సామాజిక వర్గానికి చెందిన బాలయ్య అనే వ్యక్తి తనకు ఇంటి నివాసం స్థలం ఉందని, గుంట వ్యవసాయం భూమి లేదని, పేదరికంలో మగ్గుతున్నానని అయినా నాకు ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన జాబితాలో తన పేరు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా అద్దె ఇండ్లలో ఉంటూ ఇళ్ళు కట్టుకోవడానికి స్థలం ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన వారి జాబితాల్లో పేర్లు లేకపోవడం పై విస్మయం చెంది అధికారుల సర్వే తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రొంపికుంట లో జరిగిన ప్రజా పాలన గ్రామ సభ ఆందోళన.. ఆగ్రహం.. ఆరోపణలు, ప్రశ్నల మధ్య ఉద్రిక్త వాతావరణంలో జరిగింది. ఈ గ్రామ సభల్లో మండల ప్రతేక అధికారి ప్రవీణ్ రెడ్డి, ఎంపీడీవో లలిత, తహసీల్దార్ వాసంతి లతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు





## గ్రామ సభలో పాల్గొన్న మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు

### రసాభాసగా మారిన గ్రామసభ

### ఇండ్ల పథకానికి పేరు రాలేదంటూ లబ్ధిదారుడి ఆందోళన

**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభకు సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాశరావు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ..ప్రజాపాలన గ్రామసభల్లో చదివిన జాబితాల్లో వివిధ పథకాల కింద పేర్లు రాని అర్హులు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అధికారులు దరఖాస్తులపై తక్షణమే విచారణ జరిపి వారిని ఎంపిక చేయడం జరుగుతుందని ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దశల వారిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, రూ. 500 లకే వంట గ్యాస్, రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ. 10 లక్షలకు పెంపు, ఇండ్లకు ఉచిత కరెంటు వంటి పథకాలను ఇప్పటికే అమలు చేయడం జరిగిందని, ప్రస్తుతం కొత్తగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నెలకు రూ1 వెయ్యి చొప్పున వారి ఖాతాల్లో జమ, పంటలకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పెంపు వంటి సంక్షేమ పథకాలను ఈనెల 26 నుండి అందించడం జరుగుతుందని తెలిపారు. పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు. ఈ విషయంలో ఎలాంటి అవినీతికిఅనుమానాలకు తావు లేకుండా ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆయన కోరారు. ఇదిలా ఉంటే గ్రామానికి చెందిన నాతరిపోచాలకు ఇందిరమ్మ ఇంటి పథకానికి తమ పేరు రాలేదంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ అధికారులను నిలదీశారు. దీంతో పంచాయతీ సెక్రెటరీ సమాధానం ఇస్తూ స్లాబ్ ఇంట్లో కిరాయి ఉన్న వాళ్ళ పేర్లు రాలేదని ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని ఆయన హామీ ఇవ్వడంతో అలాగేమళ్లీ దరఖాస్తు చేసుకోవాలని ఆయనకు సూచించడంతో ఆయన ఆందోళన విరమించాడు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, దాన్నాయక దామోదర్ రావు, గ్రామపంచాయతీ సెక్రటరీ సాగర్, వ్యవసాయ అధికారిని స్వప్న, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామ సభలో భారీగా అప్లికేషన్లు



## – అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి చేకూరుతుంది

## – మంథని ఎమ్మార్వో రాజయ్య

**అగ్నిధార న్యూస్ మంథని :** రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 న 4 పథకాలను అమలు చేయాలని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా , కొత్త రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , ఇందిరమ్మ ఇండ్లు అర్హుల కొరకు ప్రతి గ్రామం , మున్సిపల్ , నగర పాలక సంస్థ పరిధిలో జనవరి 21 నుండి జనవరి 25 వరకు జరిగే ప్రజా పాలన గ్రామ సభలో రెండవ రోజు బిట్టుపల్లి గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారిణి (ఏడీఏ) అంజనీ మిశ్రా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హాజరైన మంథని మండల అధికారులు మంథని మండల రెవెన్యూ అధికారి రాజయ్య , ఎం పి ఓ , ఏ పి ఓ, ఏ ఈ ఓ , గ్రామ పంచాయితీ సెక్రటరీ సమక్షంలో జరిగిన గ్రామ సభ లో మొదట 4 పథకాల గురంచి ప్రజలకు ఎమ్మార్వో రాజయ్య వివరించి , ఈ నాలుగు పథకాల అర్హులైన వారి పేర్లు నమోదు కాకపోతే వెంటనే ఇక్కడే ఈ 5 రోజుల పాటు ఒక ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని లబ్ధిదారులు ఎవరు కూడా తమ పేర్లు నమోదు కాలేదని ఆందోళన చెందవద్దని మీరు ఇచ్చిన అప్లికేషన్లు వెంటనే పరిశీలించి అభ్యర్థుల జాబతాను మరల ప్రకటించటం జరుగుతుందని ఎమ్మార్వో రాజయ్య తెలిపారు. అనంతరం గ్రామ పంచాయితీ సెక్రటరీ విజయ్ 4 పథకాలకు అర్హులైన అభ్యర్థుల జాబితాలను ప్రకటించి, ఈ జాబితా లో అనర్హులు ఎవరైనా ఉంటే అభ్యంతరాలను తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు , గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధం

**అగ్నిధారన్యూస్, పెద్దపల్లి:** బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థపూర్వ గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టమునకు సంబంధించిన జిల్లా సలహా కమిటీ సమావేశమును, జిల్లా వైద్య అధికారి డాక్టర్ జి అన్నా ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ చట్టమును అమలుపరచుటకు చేయుచున్న కార్యక్రమాలను సమీక్షించి సూచనలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాలలో ఆడ, మగ అని నిర్ధారించ కూడదు అని అన్నారు. అలా చెప్పినవారు, ప్రోత్సహించినవారు చట్ట ప్రకారం శిక్షార్హులు అని అన్నారు.మొదటి సారి తప్పు చేసిన 2 సంవత్సరాల జైలు శిక్ష పదివేల రూపాయల జరిమానా, రెండవసారికి మూడు సంవత్సరముల జైలు శిక్ష 50 వేల రూపాయల జరిమానా విధించబడును అని అన్నారు. అనుమానం వున్న కేంద్రంల పై దృష్టి పెడుతామన్నారు. నేటి కాలంలో ఆడవారు అన్ని రంగాలలో రానించుచున్నారు కావున “ఆడవారిని కందాం, వారిని చదివిద్దాం” అనే నినాదం పాటిద్దాం. ఆడ అయిన మగ బిడ్డ అయిన సమానంగా చూడాలి అని,అందుకు ప్రజలు సహకరించాలని అన్నారు.



# వార్డు సభలను ప్రారంభించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



**అగ్ని ధార న్యూస్. మందమర్రి జనవరి 22. :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 4 పథకాలలో భాగంగా..చెన్నూరు నియోజకవర్గం లోని, మందమర్రి పట్టణం 8,10 వ వార్డులలో ఏర్పాటు చేసిన వార్డు సభలను ప్రారంభించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.వారితో పాటు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదేలు,ఎమ్ ఆర్ ఓ,మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఎమ్మెల్యే మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి భూమిపూజ



**అగ్నిధారన్యూస్. మందమర్రి జనవరి 22. :** తెలంగాణ రాష్ట్ర ప్రజల సొంతిటి కలను సహకారం చేసేందుకు కాంగ్రెస్ సర్కార్ ఇందిరమ్మ పథకాన్ని ప్రవేశపెట్టింది.అరులైన లబ్దిదారులందరికీ ఇళ్లను మంజూరు చేస్తాం.ఇందిరమ్మ ఇళ్లు,రైతు భరోసా,రేషన్ కార్డులు అమలుకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది.కేసీఆర్ లక్ష 25 వేల కోట్ల రూపాయలను, కాళేశ్వరం ద్వారా.. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడు.ఆ నిధులతో రాష్ట్ర ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించే అవకాశం ఉండేది.కేసీఆర్ తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్ల రాష్ట్ర ఖజానా ఖాళీ అయింది.తెలంగాణ రాష్ట్ర సాధన తో తమ ఆశలన్నీ నెరవేరుతాయని ప్రజలు భావిస్తే కేసీఆర్ ఓటేంద్దు పోకడల వాళ్ళ రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన గ్రామసభల్లో గత ప్రభుత్వ తప్పిదాలు కనబడుతున్నాయి. రైతు భరోసా కోసం చేస్తున్న ఫీల్డ్ సర్వేలో సాగుకు యోగ్యంగాలేని భూములకు,రియల్ ఎస్టేట్ వెంచర్లు, సినిమా థియేటర్లు ఇటుక బట్టీలకు రైతు బంధు ఇచ్చారు.ఈ విషయాలు అన్ని రైతు సదస్సులో రైతులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో సర్వే చేసి అసలైన లబ్ధిదారులను గుర్తించి కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అమలు చేస్తాం సర్వే పూర్తి అయ్యాక అసలైన లబ్ధిదారులకు ఎకరాకు 12 వేల రూ. చొప్పున రైతు భరోసా కల్పిస్తుంది.కెసిఆర్ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాలేదు. అయినా కూడా..కాంగ్రెస్ 6 గ్యారంటీలు అమలు చేస్తుంది.

# ఎన్నికలు నిర్వహించాలి

**అగ్నిధారన్యూస్. మందమర్రి జనవరి 22. :** మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ ఆధ్వర్యంలో.. మందమర్రి మున్సిపాలిటి ఎన్నికల జరిపించాలనీ, మార్కెట్ సెంటర్ లోని హనుమాన్ టెంపుల్ లో.. అన్ని రాజకీయ పార్టీలు,అన్ని కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఆల్ ట్రేడ్ యూనియన్స్ తో సమావేశం నిర్వహించి, వారి యొక్క అభిప్రాయాలు తెలుసుకొని మందమర్రి మున్సిపాలిటీ ఎలక్షన్ జరిగే విధంగా కలిసికట్టుగా ముందుకు సాగాలని,రానున్న రోజుల్లో కేంద్ర మంత్రులను కలిసి మెమోరాండం ఇవ్వాలని నిర్ణయించుకోవడం జరిగింది.రానున్న రోజుల్లో మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ ఆధ్వర్యంలో... మున్సిపాలిటీ ఎన్నికలు జరిగే విధంగా,భవిష్యత్ కార్యాచరణ వివరించడం జరుగుతుంది.మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ నిర్ణయించారు.

# కాంట్రాక్ట్ ప్రాతిపదికన గైనకాలజీస్టు పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

## – జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్

**అగ్నిధార న్యూస్ మంథని :** కాంట్రాక్ట్ ప్రాతిపదికన గైనకాలజీస్టు పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య విధాన పరిషత్ లో గల మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఖాళీగా ఉన్న గైనకాలజిస్ట్ పోస్టును కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు నిర్ణయించడం జరిగిందని, ఆసక్తి గల వైద్యులు వారి యొక్క దరఖాస్తులను బయోడేటా తో పాటు జిల్లా ఆసుపత్రి నందు అందించాలని, మిగతా వివరాలకు 8499061999 నెంబర్ నందు సంప్రదించాలని డిసిహెచ్ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# అన్ని పార్టీల మాదిగలు ఐక్యతగా ఉండాలి

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకుల పెర్క శ్యామ్.



**అగ్నిధారన్యూస్, పెద్దపల్లి:** బుధవారం పెద్దపల్లి లోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో రాజకీయ పార్టీల అతీతంగా మాదిగల ఐక్యత కోసం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగని టిపిసిసి నాయకులు,పెర్క శ్యామ్ శాలువాతో సన్మానించి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా పెర్క శ్యామ్ మాట్లాడుతూ... ఫిబ్రవరి 07 న హైదరాబాదులో జరగబోయే కార్యక్రమం విజయవంతానికి కృషి చేస్తానని అన్నారు .

# సిబ్బంది సమయపాలన పాటించాలి





జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా : అన్న ప్రసన్న కుమారి.

**అగ్నిధార న్యూస్ పెద్దపల్లి :** జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి హాస్పిటల్ సూపరింటెండెంట్ శ్రీధర్ తో కలిసి సందర్శించారు. హెల్ప్ డెస్క్ యందలి రికార్డులను పరిశీలించారు. హెల్ప్ డెస్క్ సిబ్బంది ఉదయం 9 గంటలకే విధులకు హాజరు కావాలి అని ఆదేశించారు . గర్భిణీ స్త్రీలు 102 వాహనం సేవలు వినియోగించు కోవాలి అని అన్నారు. ప్రసూతి విభాగాలను, ఇంజెక్షన్ గది, డెంటల్ ఇతర స్పెషాలిటీ విభాగాలను పరిశీలించారు. ప్రసూతి, డెంటల్ సేవలు ఇతర స్పెషాలిటీ సేవలు భాగా పెరిగినాయి అని అన్నారు. గర్భిణి స్త్రీల కు సిబ్బంది వారి వారి విధి విధానాలను పాటిస్తూ సేవలు అందించాలి అని సూచించారు. గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ ప్రసూతి సేవలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆసుపత్రుల లో నే ప్రసూతి చేయించు కొనుట కు రావాలి అన్నారు. సురక్షిత ప్రసూతి చేయుటకు ప్రత్యేక శిక్షణ పొందిన డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉన్నారు అని అన్నారు.

ఆ తరువాత క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారము గ్రామము లో జరుగుచున్న నిక్షయ్ శిబిరంను కూడా సందర్శించారు. క్షయ వ్యాధి నిర్మూలన పై అవగాహన కల్పించారు ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని క్షయ వ్యాధి నిర్మూలనలో భాగస్వామ్యం కావాలి అని అన్నారు.

# విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తా



కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి.

**అగ్నిధారన్యూస్ వరంగల్ :** కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ అసోసియేషన్ (కూడా) కొత్తగా ఎన్నికైన సభ్యులు బుధవారం కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డిని మర్యాదపూర్వకంగా ఆయన చాంబర్ లో కలిసి పుష్పగుచ్చం అందజేసి అందజేశారు. కాకతీయ యూనివర్సిటీలో ఉన్న సమస్యల గురించి ఉపకులపతి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పట్ల ఆయన సానుకూలంగా స్పందించి, వీలైనంత త్వరగా సకాలంలో సమస్యలన్నిటిని పరిష్కరిస్తారని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ తీగల ప్రేమ్ సుందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ వడ్డేపల్లి మధు, ప్రెసిడెంట్ డాక్టర్ సూత్రపు అనిల్, కన్వీనర్ మద్దిరాల మోహన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పంతగాని చంద్రరావు, సెక్రటరీ డాక్టర్ నాగన్న,కొకన్వీనర్ లాపాక సురేష్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ పాశం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన బ్రిడ్జి సాధన కమిటీ

**సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే**

**వివరాలు వెల్లడించిన జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్.**



**అగ్నిధారన్యూస్, కరీంనగర్:** మూడు మండలాల ప్రజల ప్రయోజనం కోసం మానేర్ డ్యాంపై కరీంనగర్ లోని లారెల్ స్కూల్ వెనుక నుండి మైసమ్మ గుట్ట వరకు బ్రిడ్జీ నిర్మాణం కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో తీర్మానం చేసి వినతిపత్రం కాపీని బుధవారం ఎల్ ఎమ్ డీ కాలనీ లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను కలిసి ఇవ్వడం జరిగింది. చొక్కారావు పల్లె నుండి బ్రిడ్జి నిర్మాణం చేస్తే ఒక్క ఊరికి మాత్రమే ప్రయోజనమని అలా కాకుండా కరీంనగర్ లోని లారెల్ స్కూల్ వెనుక నుండి స్మశాన వాటికి పక్కనుండి మధ్యలో కిలోమీటర్ పావు బ్రిడ్జి మైసమ్మ గుట్ట వరకు గన్నేరువరం మండల కేంద్రం కు వెళ్లే విధంగా మార్చాలని కోరడం జరిగింది.మూడు మండలాల్లోని సుమారు 120 గ్రామాలకు ఉపయోకరంగా ఉంటుందని ఎమ్మెల్యే కు వివరించడం జరిగింది.దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ ,పలు గ్రామాల మాజీ సర్పంచ్ లు పురంశెట్టి బాలయ్య ,గువ్వ వీరయ్య, చింతలపెల్లి నర్సింహారెడ్డి,జక్కనపల్లి సత్తయ్య,మల్లేశం ,కుల సంఘాల నాయకులు ,జేఏసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమంలో తెలంగాణ నెంబర్ వన్





## పేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం లో న్యాయం జరుగుతుంది.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేస్తాం.

## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు .

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి :** పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో పెద్దపల్లి పట్టణంలోని 10, 22, 34 వార్డుల్లో బుధవారం సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక సభల్లో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలో నెంబర్ వన్ గా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన జనవరి 26 నుండి అమలు చేసే రైతుభరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేస్తామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 80 శాతం మంది ప్రజలకు కల్పిస్తున్నామని అన్నారు. బీ.ఆర్.ఎస్ పది సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, రేషన్ కార్డులు రాక ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి రేషన్ కార్డులు ఇచ్చారని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే మళ్ళీ రేషన్ కార్డులు అందిస్తున్నామని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు సొంత ఇంటి స్థలం ఉంటే రూ. 5 లక్షలు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. నియోజకవర్గానికి ప్రతి సంవత్సరానికి 3500 ఇండ్లు మంజూరు కావడం జరుగుతుందని, నాలుగు సంవత్సరాలుగా దశలవారీగా ఇండ్లు లేని వారందరికీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఈ నాలుగు సంక్షేమ పథకాలు ఎలాంటి అవినీతికి తావు లేకుండా ఎంపిక చేయడం జరిగిందన్నారు. భూమిలేని నిరుపేదలందరూ ఉపాధి హామీలో సంవత్సరానికి 20 రోజుల పని దినాలు చేసి ఉంటే వారికి ప్రభుత్వం ఆరు నెలకు రూ. 6000 చొప్పున ఏడాదికి రూ. 12000 ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉండి రాష్ట్రంలో ఏడున్నర లక్షల కోట్ల అప్పు చేసిందని, ఈ అప్పు భారాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రజల మీద ఎలాంటి పన్ను వేయకుండా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాడని కొనియాడారు. ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో, రైతు భరోసా లాంటి పథకాలను అమలు పరుస్తూ ఉంటే కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని వాళ్ల హయంలో ఎంత మంది ప్రజలకు లబ్ధి చేకూర్చారని, ఎంత మంది ప్రజలకు రేషన్ కార్డులు అందించారని విమర్శించారు. పలు రకాలుగా పెద్దపల్లి ని దోచుకున్న కొంతమంది కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విమర్శలు చేస్తుంటే నవ్వస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఆర్డీఓ గంగయ్య, మున్సిపల్ కమీషనర్ వెంకటేష్, ఎంపీడీఓ శ్రీనివాస్, తహసిల్దార్ రాజ్ కుమార్, మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, పెద్దపల్లి విండో చైర్మన్ నర్సింహ రెడ్డి, కౌన్సిలరులు నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్,ఉప్పు స్వరూప రాజు, నూర్జహాన్, అమరేష్, శ్రీమాన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఖబడ్దార్.. గూండాల్లారా..

**హైదరాబాద్ :** ఖబడ్దార్.. గూండాల్లారా.. భూ అక్రమార్కుల భరతం పడుతాం. చీల్చి చెండాడుతాం అని మల్కాజ్ గిరి ఎంపీ శ్రీ ఈటల రాజేందర్ హెచ్చరించారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీలోని 149 ఎకరాల్లో ఉన్న ఏకశిలా నగర్ లో నిన్న జరిగిన సంఘటన మీద తెలంగాణ వ్యాప్తంగా చర్చోపచర్చలు జరిగాయని, అంతిమన్యాయ నిర్ణేతలు ప్రజలే కాబట్టి.. వందల మంది బాధితులతో కలిసి ప్రజలకు నిన్న జరిగిన సంఘటన విషయంలో వాస్తవాలు తెలియజేస్తున్నానన్నారు. పార్లమెంటు సభ్యుడిగా గెలిచిన తర్వాత ప్రతినిత్యం హైదరాబాద్ తో పాటు మల్కాజ్ గిరి పార్లమెంటు పరిధిలో జరిగిన అనేక దుర్మార్గాలు, పేదల సమస్యలపై పోరాటం చేస్తున్నా.రేవంత్ ప్రభుత్వం హైడ్రా అనే ఒక సంస్థను ఏర్పాటు చేసి అకారణంగా, దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. 40-50 ఏళ్ల క్రితం ఆనాటి ప్రభుత్వాలు చెరువుల పక్కన, లే-అవుట్లలో పట్టాలు ఇస్తే ఇండ్లు కట్టుకున్నారు.ఆనాడు హైదరాబాద్ కు వలస వచ్చే పేద ప్రజానీకానికి టైగర్ నరేంద్ర గారు నుంచి మొదలు బద్దం బాల్ రెడ్డి గారు, దత్తాత్రేయ గారి లాంటి బీజేపీ నాయకులు పేదలకు అండగా ఉండి ప్రభుత్వ భూముల్లో గుడిసెలు నిర్మించారు. ఈ చరిత్ర ప్రజలకు తెలుసు.గతంలో బాలాజీ నగర్, జవహర్ నగర్ లలో కట్టుకున్న ఇండ్లను కూల్చే ప్రయత్నం చేస్తే కాపాడుకునేలా బిజెపి పోరాటం చేసింది.పేదలకు జాగలు ఇచ్చి, ఇండ్లు కట్టించిన పార్టీ బిజెపి.ఇప్పుడు అవే ప్రాంతాల్లో మళ్లీ హైడ్రా పేరుతో కట్టుకున్న ఇండ్లను నేలమట్టం చేస్తుంటే, అనేక ఒత్తిళ్లను ఎదుర్కొని బిజెపి పక్షాన బాధితులకు అండగా నిలిచాం.మూసీనది ప్రక్షాళన జరగాలంటే మూసీకి ఇరువైపులా 300 మీటర్లలో ఇండ్లన్నీ కూలగొట్టి భూములు గుంజుకొని మల్టీనేషనల్ కంపెనీలకు అప్పగించాల్సిన అవసరం లేదు.మూసీకి రెండు దిక్కులా ఇండ్లు కూల్చే సమయంలో బిజెపి ఎంపీగా పార్టీ తరఫున బాధితులకు అండగా నిలబడ్డం. బాధితుల నుంచి వందల కొలది దరఖాస్తులు వచ్చాయి. దీనిపై మల్కాజ్ గిరి కలెక్టర్ గారికి ప్రతినిత్యం ఫోన్ లో సంప్రదించి పరిష్కరించాలని కోరాం.నగరంలో గుండాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రభావం ఉంటుంది. రియల్టర్ల పేరిట భూముల ఆక్రమణలతో దౌర్జన్యం చేశారు. దీనిపై రాచకొండ సీపీ గారికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పరిష్కారం చూపలేదు.భూ ఆక్రమణల విషయంలో పోలీసు అధికారులకు ఫోన్ చేసి వివరించినా, పై అధికారుల ఒత్తిళ్లతో చర్యలు తీసుకోలేదు.పోలీసులు, రెవెన్యూ అధికారులు న్యాయం చేయకపోవడంతో.. బాధితులకు న్యాయం చేసేందుకు మేం అండగా నిలిచాం.మల్కాజ్‌గిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఏకశిలానగర్ భూములు 1985లో ఆనాడు వివిధ సంస్థలలో పనిచేసే ఉద్యోగులు ఈ భూములు కొనుక్కున్నారు.మేడ్చల్ లోని ఘట్ కేసర్ మండలం కొర్రెముల గ్రామంలో సర్వే నంబర్ 739 నుండి 749 వరకు 149 ఎకరాల భూమి ఉంది. 1985లో న ఏకశిల నగర్ కాలనీ పేరుతో గ్రామపంచాయితీ అనుమతితో 2086 ప్లాట్లను లే-అవుట్ చేశారు.ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు 2076 మంది 200 గజాల చొప్పున ప్లాట్లను కొనుగోలు చేశారు. 2005 లో ఓనర్లే 47.25 ఎకరాల భూమిని ఓ.ం. ఖీంఏజ, ం.లవనిఎజీబివబష్త్ర, ం. ఎతితీజీఎజీఎజీబనివతీ పేరుమీద సేల్ డీడ్ చేసారు. 1985లో ఈ ప్రాంతాల్లో జనవాసాలకు ఆస్కారం లేదు.1985-2005 వరకు ఎటువంటి ఇబ్బందులు లేవు. 2005 లో 47 ఎకరాల పైచిలుకు భూమిని ఓ.ం. ఖీంఏజ, ం.లవనిఎజీబివబష్త్ర, ం. ఎతితీజీఎజీఎజీబనివతీ పేరుమీద సేల్ డీడ్ చేసారు. 2006లో ఈ ముగ్గురు భూమిని కొన్నట్లుగా దొంగ డాక్యుమెంట్లు సృష్టించారు. పంచాయతీరాజ్ డీపీఓను మేనేజ్ చేసి అవి ప్లాట్లు కాదని అగ్రికల్చర్ ల్యాండ్ గా నమోదు చేయించారు.ఈ ప్రొసీడింగ్స్ కి వ్యతిరేకంగా కోర్టులో కేసు వేశారు. దీనిపై 2009 లో కోర్టు అనుమతిస్తే 2010 లో అది అగ్రికల్చర్ భూమి కాదంటూ బాజప్తా తీర్పునిచ్చింది.హర్ష కన్స్ట్రక్షన్ వారే ఈ లే-అవుట్ లో 206 ప్లాట్లు కొనుగోలు చేసారు. మళ్లీ దొంగ డాక్యుమెంట్లు సృష్టించి రెవెన్యూ అధికారుల ప్రోద్బలంతో 47 ఎకరాలకు మ్యుటేషన్ సంపాదించారు. 739 నుండి 749 సర్వే నంబర్లలో ఉన్న భూమి వ్యవసాయ భూమి కాదని రాజు, వెంకటేష్, విజయభాస్కర్ తప్పుడు పత్రాలు ఇచ్చారని తన ఆర్డర్లో స్పష్టం చేశారు.ఈ రికార్డులన్నీ ఇది వ్యవసాయ భూమి కాదని ప్లాట్లు అని తేల్చింది. అందుకు అనుగుణంగా అన్ని అనుమతులతో 700 మంది ఇళ్ళు కట్టుకున్నారు.వెంకటేశ్ అనే వ్యక్తి ఈ తతంగం వెనుక ఉండి నడిపించారని పంచయత్ సెక్రటరీ ఇచ్చిన రిపోర్ట్ చెప్తుంది..నిన్న మేము ఫీల్డ్ కి వెళ్లినప్పుడు కొంతమంది గూండాలు మాకు ఎదురుపడ్డారు. ఈ ప్రాంతంలో శ్రీనివాస్ అనే వ్యక్తి బ్యాంకులో లోన్ తీసుకుని రూ. 40 లక్షలతో ఇల్లు కట్టుకున్నాడు. అయితే, వాచ్ మెన్లు గా చెప్పుకుంటున్న 20-25 మంది గూండాలు కాళ్లావేళ్ల మీద పడ్డా దౌర్జన్యంగా ఆ ఇల్లును కూలగొట్టారు. ఆ తర్వాత కూడా రేకులషెడ్డును నిర్మించుకున్నా నేలమట్టం చేశారు.రజిత అనే మహిళ తన కుమారుడితో కలిసి ఇక్కడ జీవనం కొనసాగిస్తోంది. ఆ ప్లాట్ ను సాఫ్ చేసుకుంటున్న క్రమంలో గూండాలు వచ్చి దౌర్జన్యం చేశారు. రియల్టర్లు, గూండాల దౌర్జన్యం గురించి మహిళ మా దగ్గరకు వచ్చి మొర పెట్టుకున్నారు. దాంతో ఫీల్డ్ కి బాధితులతో కలిసి వెళ్లాం. ఆ గూండాలు కనీసం వెనక్కితగ్గకుండా దౌర్జన్యంగా వ్యవహరించారు. అందుకే ఆ గూండాలపై నాలాంటి వారు చేయి ఎత్తాల్సి వచ్చింది.1980-1990 వరకు హైదరాబాద్ చుట్టుపక్కల అనేక ప్రాంతాల్లో పేదలు తక్కువ ధరకు ఆ భూములు కొనుగోలు చేసుకున్నారు. అయితే ఇప్పుడు ఆ భూముల ధరలు పెరగడంతో రియల్టర్లు ఆక్రమణలకు పాల్పడుతున్నారు.2007లో ఎల్ ఆర్ ఎస్ (ల్యాండ్ రెగ్యులరైజ్ స్కీం) చట్టం వచ్చింది. లేఅవుట్లను రెగ్యులరైజ్ చేసుకునే యాక్ట్ ను తీసుకొచ్చారు.శంకర్ పల్లిలో వందల కోట్ల విలువైన 460 ఎకరాల భూమి ఉంది. ధరణి వచ్చిన తర్వాత ఈ భూమిని అగ్రికల్చర్ భూమిగా మార్చివేసి ప్లాట్లు అన్నీ రద్దు చేసి, రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేశారు. ఇప్పుడు చేసిన తప్పులకు ఆ కలెక్టర్ జైలుపాలయ్యారు.భూఅక్రమాల వెనుక దుర్మార్గులు ఎవరు? పేదల ఆస్తులకు రక్షణ ఎక్కడుందో చెప్పాల్సిన బాధ్యత సీఎం రేవంత్ రెడ్డికి ఉంది.గండిపేట మం. వట్టినాగులపల్లి వెయ్యి ఎకరాలు, షాద్ నగర్ లోని ఈదుల పల్లి, ఈర్లపల్లి, నాదర్ గుల్, బాలానగర్, గగన్ పహాడ్ వంటి అనేక ప్రాంతాల్లో భూ అక్రమాలు జరిగాయి.అధికారాన్ని అడ్డుపెట్టుకుని పేదల భూములు గుంజుకునే ప్రయత్నం చేయడం దుర్మార్గం. దీనిపై స్పందించాల్సిన అవసరం ఉంది.మొదటి నుంచి పేదలకు అండగా ఉండే పార్టీ బీజేపీ.ప్రభుత్వ పెద్దల అండతో హైదరాబాద్ లో లే-అవుట్లను కొల్లగొట్టిన ఘటనలపై కోర్టులు, హెచ్ఆర్సీ కి, లోకాయుక్త లాంటి సంస్థలకు వెళ్లి ఫిర్యాదు చేస్తాం. న్యాయం చేయాలని కోరుతాం. భూ అక్రమాలపై పోలీసులు, రెవెన్యూ అధికారులు సమన్వయంగా పరిష్కరించి ఉంటే.. ఇలాంటి పరిస్థితులు వచ్చేవి కాదు. బాధితుల పక్షాన మాలాంటి వాళ్లు నిలబడి చేయెత్తే పరిస్థితి వచ్చేది కాదు.సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరు తమ్ముళ్లు హైదరాబాద్ చుట్టుపక్కల భూములను పంచుకుంటున్నారనే మచ్చ, అపనింద వస్తున్నది. దీనిపై ఎంక్వైరీ చేస్తే ఈ ఘటనల వెనుక ఎవరున్నారో బయటకు వస్తుంది.ఆనంద్ బాగ్ అనే ప్రాంతంలో 50 ఏళ్ల నుంచి నివసిస్తున్న ఓ వ్యక్తికి సంబంధించిన 200 ఎకరాల భూమిని 300 గూండాలు దానిని ఆక్రమించుకుని, ఇల్లును.. ప్రాపర్టీని నేలమట్టం చేశారు.దీనిపై సీపీ గారికి ఫోన్ చేసి ఫిర్యాదు చేసినా పరిష్కరించలేదు. పోలీసులు బాసుల ఆదేశాలు పాటిస్తున్నారు తప్పితే బాధితులకు న్యాయం చేయడం లేదు.హైదరాబాద్ లో మొత్తం ఎన్ని లే-అవుట్ లు ఉన్నాయో ఈసీ సర్టిఫికెట్ ఉంటుంది. దాన్ని పరిశీలిస్తే భూములు వివరాలు స్పష్టంగా తెలుస్తాయి.కాళేశ్వరం మీద పెట్టిన డబ్బుల కంటే వందల రెట్లు సంపద భూ ఆక్రమణల ద్వారా నడుస్తోంది.బాజప్తా ముఖ్యమంత్రుల కార్యాలయాల్లో ఇట్లాంటి ఘటనలపై చర్చలు జరిగాయి. ఇప్పుడు అదే జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా పాత గ్రామపంచాయతీ లే-అవుట్లకు సంబంధించి నోటీసులిచ్చి అగ్రికల్చర్ ల్యాండ్లను రద్దు చేసి మళ్లీ ప్లాట్లన్నింటినీ రీస్టోర్ చేయాలని కోరుతున్నాం.గ్రామపంచాయతీల లే-అవుట్లకు ఎల్ఆర్ఎస్ స్కీం వచ్చినప్పటికీ ప్రభుత్వం దానిని సమర్థంగా, సక్రమంగా అమలు చేయకపోవడం వల్లే భూ అక్రమాల ఘటనలు జరుగుతున్నాయి.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com